RNI No.TELTEL/2005/16755
# ప్రజాబలం
PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక
Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 10 జనవరి 2026 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:186



# ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీపడుతోంది

## "పక్క రాష్ట్రాలతో తెలంగాణ వివాదాలను కోరుకోవడం లేదు. సిఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ జనవరి 9 : ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీపడుతోందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పెట్టుబడులకు లాభం వచ్చేలా ప్రభుత్వ ప్రణాళికలు ఉన్నాయని అన్నారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి శ్రీధర్ బాబు, ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం ప్రసంగించారు. ప్రపంచస్థాయి దేశాలతో తెలంగాణ పోటీపడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం మనరాష్ట్రంలో ఉందని తెలియజేశారు. పెట్టుబడిదారులకు విశ్వాసం కల్పించేలా ప్రభుత్వం పాలసీ రూపొందించిందని, పెద్ద కంపెనీలకు సిఇవోలుగా ఉన్నది.. మన దేశంవాళ్లేనని రేవంత్ పేర్కొన్నారు. పంచాయతీ కావాలా.. నీళ్లు కావాలా.. అని తనని అడిగే.. తెలంగాణకు నీళ్లే కావాలని చెబుతానని, వివాదాలు కావాలా.. పరిష్కారం కావాలా.. అని అడిగితే పరిష్కారం కావాలని చెబుతానని అన్నారు. నీళ్ల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించలేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు

నదీ జలాల విషయంలో పక్క రాష్ట్రాలతో వివాదాలు కోరుకోవడం లేదని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నదీ జలాలకు సంబంధించి పంచాయతీ కావాలా..! నీళ్లు కావాలా..! అని అడిగితే తెలంగాణ రాష్ట్రానికి నీళ్లు కావాలని కోరుకుంటామని చెప్పారు.

నదీ జలాలపై రాజకీయ ప్రయోజనం పొందాలని ప్రభుత్వం భావించడం లేదని, రాజకీయాలకు అతీతంగా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాలలోని ఈ-సిటీలో నెలకొల్పిన సుజెన్ మెడికేర్ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ జల వివాదాలను ప్రస్తావించారు. "పక్క రాష్ట్రాలతో తెలంగాణ వివాదాలను కోరుకోవడం లేదు. న్యాయస్థానాల ముందుకు లేదా మరెవరి వద్దనో పంచాయతీ పెట్టుకునే కన్నా సమస్యపై కూర్చొని చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి.

నీటి వివాదాల విషయంలో తెలంగాణ శాశ్వత పరిష్కారం కోరుకుంటోంది. అభివృద్ధి సాధించాలంటే పక్క రాష్ట్రాల సహకారం, సయోధ్య ఉండాలి. రాజకీయాలకు అతీతంగా పరిష్కారం కోసం అందరూ సహకరించాలి.." అని పక్క రాష్ట్ర ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన ప్రాజెక్టులకు అడ్డంకులు సృష్టించరాదని ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విజ్ఞప్తి చేశారు. జల వివాదాలపై శాశ్వత పరిష్కారం, రాష్ట్ర ప్రయోజనాలపై వివాదాలను కోరుకోవడం లేదని, సమస్యల పరిష్కారం కోసం సహకరించాలని కోరారు.

ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన పాలమూరు – రంగారెడ్డి, కల్వకుర్తి, డిండి, ఎస్ఎల్బీసీ, బీమా, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ అభ్యంతరాల వల్ల పర్యావరణం, సీడబ్ల్యూసీ నుంచి సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన నిధులు, అనుమతులు కూడా రావడం లేదని, తద్వారా రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని చెప్పారు.

రాజకీయ ప్రయోజనాలకన్నా ప్రజలు, రైతుల ప్రయోజనాల కోసం ఆలోచన చేస్తున్నామని, పరస్పర సహకారం అవసరమని అన్నారు. పోర్టు కనెక్టివిటీ లేని తెలంగాణకు మచిలీపట్నం పోర్టుతో కనెక్టివిటీ కోసం 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ వే, రైల్వే కనెక్టివిటీతో సహా అనుమతి అడిగామని, ఆ కనెక్టివిటీని అభివృద్ధి చేయాలంటే పక్క రాష్ట్రం సహకారం అవసరమని చెప్పారు.

అలాగే, ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధి చెందాలంటే తెలంగాణ సహకారం అవసరం ఉంటుందని, పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలతో పరస్పర సహకారాన్ని మాత్రమే కోరుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో వెళ్లాలని, చర్చల ద్వారా సమస్యల సంపూర్ణ పరిష్కారం కోసం ముందుంటామని అన్నారు.

తెలంగాణ సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్రాన్ని క్యూర్( CURE), ప్యూర్( PURE), రేర్( RARE) మూడు భాగాలుగా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశిస్తూ గ్లోబల్ సమ్మిట్ లో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశామని వివరించారు. తెలంగాణ ప్రపంచంలో జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యూయార్క్ లతో పోటీ పడాలని సంకల్పించామని, అందులో భాగంగానే యువ పారిశ్రామిక వేత్తలు ప్రారంభించే పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

ప్రపంచ నగరాలతో పోటీ పడే విధంగా ఐటీ, ఫార్మా, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్, డేటా సెంటర్స్ వాటిల్లో పోటీ పడగలుగుతున్నాం. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలంటే ప్రైవేటు రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

రాష్ట్రం అభివృద్ధి సాధించడానికి పారిశ్రామిక, విద్యుత్, పర్యాటక, దేవాదాయ, వైద్య రంగాల్లో ప్రభుత్వం పాలసీలు తీసుకొచ్చిందని, విద్యా రంగంలోనూ సరికొత్త పాలసీని ప్రకటించబోతున్నాం. పెట్టుబడులను ఆకర్షించడానికి పారదర్శకమైన ప్రణాళికలు రూపొందించాం. భారత్ ఫ్యూచర్ సిటీ వల్ల ఇక్కడి భూముల ధరలు పెరుగుతాయి. అభివృద్ధికి అందరూ సహకరించాలి. అందరి సహకారం ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుంది.

1995 నుంచి 2025 వరకు 30 ఏళ్ల నిరంతర శ్రమ వల్ల హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ పడుతోందని ముఖ్యమంత్రి గారు చెప్పారు. జర్మన్ సాంకేతిక పరిజ్ఞానంతో దక్షిణ భారత దేశంలోనే ఐవీ ఫ్లూయిడ్స్ తయారీకి సంబంధించి సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రశంసించారు.

సుజెన్ మెడికేర్ ఐవీ ఫ్లూయిడ్స్ ఉత్పత్తి యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి , శాసనమండలిలో చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సుపరిపాలన అందించాలి : మంత్రి పొంగులేటి

**సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరాలి**
**సీతారామ ప్రాజెక్టు ద్వారా ఐదు మండలాలకు సాగునీరు**
**నూతన సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన సభలో వెల్లడి**







ఇల్లెందు : అభివృద్ధి లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు సుపరిపాలన అందిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఇల్లెందు పట్టణంలోని సింగరేణి పాఠశాల క్రీడా ప్రాంగణంలో నియోజకవర్గ పరిధిలో నూతనంగా గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యులకు నిర్వహించిన ఘన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఇంటింటికీ సంక్షేమం.. సర్పంచులదే బాధ్యతఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లలో అందించిన సుపరిపాలన, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో 69 శాతం విజయాన్ని అందించారని స్పష్టం చేశారు. ః:సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు పెట్టుబడి సాయం వంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలి. ఇందులో సర్పంచులు కీలక పాత్ర పోషించి, పథకాలను ఇంటింటికీ చేర్చాలిః: అని సూచించారు.త్వరలోనే మరిన్ని ఇందిరమ్మ ఇళ్లుఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ అధైర్యపడొద్దని, మరో మూడు విడతల్లో అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న ఆయన.. డ్వాక్రా రుణాల మాఫీ, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు గుర్తుచేశారు.నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యఇల్లెందు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సాగు, తాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పొంగులేటి తెలిపారు. ః:సీతారామ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు అందిస్తాం. దీని కోసం వచ్చే బడ్జెట్‌లో అవసరమైన నిధులు కేటాయిస్తాంః: అని ప్రకటించారు. రాబోయే మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఉత్సాహంతో కార్యకర్తలు సత్తా చాటాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలం

10 జనవరి 2026 శనివారం

# భారత్ చుట్టూ సమస్యలు

ప్రపంచ రాజకీయాల్లో మార్పు సంకేతాలు కనిపించాయి. ప్రపంచం ఒక కొత్త అధ్యాయం దిశగా కదులుతున్నట్టు అనిపించింది. కొత్త నిర్మాణాన్ని రూపొందించే ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి.పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, నేపాల్‌లో ఈ ఏడాది జరిగే ఎన్నికలు ఆయా దేశాల అంతర్గత అంశాలు మాత్రమే కాదు. ఈ ఎన్నికలు దక్షిణాసియా స్థిరత్వం, భారత భద్రతా సమస్యలు, ప్రాంతీయ సమతుల్యత వంటి అంశాలతో లోతుగా ముడిపడి ఉన్నాయి.మరోవైపు, యుక్రెయిన్-రష్యా యుద్ధం ఇకపై యూరప్‌కు మాత్రమే పరిమితమైన వివాదం కాదు. ఇది ప్రపంచ ఇంధన సరఫరాలు, ఆహార భద్రత, అంతర్జాతీయ నైతిక విలువలకు తీవ్రమైన పరీక్షగా మారింది.భారత్ ఇప్పటివరకూ చర్చలు, సమన్వయం, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి విధానాన్ని అనుసరిస్తోంది.భారత్ స్పష్టంగా ఏదో ఓవైపు ఉండాల్సి వస్తుందా?భారత్ చాలాకాలంగా 'బహుళ ధ్రువ ప్రపంచ క్రమం' గురించి మాట్లాడుతోంది. అంటే అధికారం కొన్ని దేశాల చేతుల్లో మాత్రమే కేంద్రీకృతమై ఉండని ప్రపంచం. అయితే 'బహుళ ధ్రువ ప్రపంచం' అనేది ఒక ఆలోచన మాత్రమేనా, లేదా అది నిజంగా వాస్తవ రూపం దాల్చగలదా?ఈ చర్చలో భారత్ - చైనా సంబంధాలు కూడా కేంద్రబిందువయ్యాయి. ఒకవైపు, రెండు దేశాలు ఆర్థికపరంగా ఒకదానిమీద ఒకటి బాగా ఆధారపడి ఉన్నాయి. మరోవైపు సరిహద్దు ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. వ్యూహాత్మక అపనమ్మకం పెరుగుతోంది. చర్చలకు మార్గాలు తెరిచే ఉన్నప్పటికీ, అదే సమయంలో అపనమ్మకం స్పష్టంగా ఉంది.భారత విదేశాంగ విధానం కూడా ఆర్థిక రంగంలో కొత్త దశలోకి ప్రవేశించింది. అనేక దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు ప్రారంభమవుతున్నాయి. అమెరికాతో వాణిజ్య సంబంధాల్లో సవాళ్లు కొనసాగుతున్నాయి.గత ఏడాది ప్రారంభంలో, డోనల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన్ను కలిసిన మొదటి నలుగురు ప్రపంచ నాయకులలో భారత ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఒకరు. ఈ సమావేశంలో మోదీని తన "గొప్ప స్నేహితుడు" అని ట్రంప్ అభివర్ణించారు.అయితే కొన్నినెలలుగా మోదీ, ట్రంప్ మధ్య సంబంధాలు ట్రంప్ మొదటి పదవీకాలంలో కనిపించినంతగా లేవు. ఈ మారుతున్న వాతావరణంలో ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై రెండు రకాల సుంకాలను విధించింది. ఒకటి వాణిజ్య కారణాలతో, ఇంకొకటి రష్యా నుంచి చమురు కొంటున్నందుకు.భారత్‌పై అమెరికా మొత్తం 50 శాతం సుంకాలు విధించింది. ఆసియా దేశాలలో విధించిన అత్యధిక సుంకం ఇది.ఆస్ట్రేలియాతో చర్చలు మంచిస్థాయిలో ఉన్నాయి. న్యూజీలాండ్, ఒమన్‌లతో ఒప్పందాలు కుదిరాయి. యూకేతో యూరోపియన్ యూనియన్‌తో, ఆ తర్వాత అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదిరితే భారత్‌కు చాలా ఉపశమనం కలుగుతుంది..నేపాల్‌లో సార్వత్రిక ఎన్నికలు 2026 మార్చి 5న జరగనున్నాయి. బంగ్లాదేశ్‌లో 2026 ఫిబ్రవరి 12న ఎన్నికలు జరుగుతాయి. రెండూ భారత్‌కు పొరుగు దేశాలు, వ్యూహాత్మకంగా ముఖ్యమైనవిగా పరిగణిస్తారు.ఇటీవలి సంవత్సరాలలో, ఈ రెండు దేశాలతో భారత సంబంధాలు మునుపటిలా సజావుగా లేవు.మరి.. నేపాల్, బంగ్లాదేశ్‌లో ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వాలు ఏర్పడితే, భారత్ తన సంబంధాలను పునరుద్ధరించుకోవడానికి అవకాశం దక్కుతుందా? బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరిగిన సంఘటనలను పరిగణనలోకి తీసుకుంటే అక్కడి ఎన్నికలు భారత్‌కు చాలా ముఖ్యమైనవి" ఎన్నికల తర్వాత ఏ కొత్త ప్రభుత్వం ఏర్పడినా, భారత్ దానితో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నించాలని ఆయన భావిస్తున్నారు.షేక్ హసీనా ప్రభుత్వాన్ని ప్రస్తావిస్తూ, ఆ సమయంలో రెండు దేశాల మధ్య సంబంధాలు చాలా బలంగా ఉన్నాయన్నారు. కానీ, భారత్ ఒక పెద్ద వ్యూహాత్మక తప్పు చేసిందనే వాదన ఉంది,షేక్ హసీనా అధికారంలో ఉన్నప్పుడు సంబంధాలు చాలా బాగుండేవి. కానీ, బీఎన్‌పీ, ప్రతిపక్ష పార్టీలతో సంబంధాలకు ప్రయత్నించకపోవడం తప్పు. ఒకప్పుడు మనకు మంచి పొరుగు దేశం, మిత్రుడైన బంగ్లాదేశ్‌ను ఇపుడు మనం కోల్పోయాం. ఇప్పుడు తీసుకురావడం చాలా ముఖ్యం" అని అన్నారు.భారత్ తన విదేశాంగ, వాణిజ్య విధానంలో వైవిధ్యాన్ని కొనసాగించాలని ఆమె సూచించారు.భారత్ అనేక దేశాలతో సంబంధాలను కొనసాగించాలి, ఏదేని విషయం కోసం ఒకే దేశంపై ఆధారపడకుండా ఉండాలి. ఒకే దేశంపై ఆధారపడితే, అది సమస్యలను సృష్టించవచ్చు" అన్నారు అర్పితా ముఖర్జీ.భారత్ చాలాకాలంగా రష్యాతో మంచి సంబంధాన్ని కలిగి ఉంది.

చైనా ప్రపంచ సూపర్ పవర్‌గా మారుతోంది. కీలకమైన ఖనిజాలు, ఆయుధాలలో దాని పాత్రను చాలా ఉంది,అమెరికా ఎజెండాను పరిశీలిస్తే, అది 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' అంటే 'మాగా'. ఈ ఎజెండా కింద, అది దాదాపు అన్ని దేశాలపై సుంకాలను విధించింది" అమెరికా సుంకాలు విధించినప్పుడు, ఎవరు మిత్రుడు, ఎవరు శత్రువు అని చూడలేదుభారత్ ఎల్లప్పుడూ చైనాతో మంచి, బలమైన సంబంధాలను కొనసాగించాలి. వాణిజ్య సమతుల్యత మనకు వ్యతిరేకంగా ఉండటమే. ప్రస్తుత కాలంలో అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్‌తో వ్యవహరించడంలో ఏ దేశ విదేశాంగ విధానానికైనా పెద్ద పరీక్షే.2023లో అధ్యక్షుడు బైడెన్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని యూఎస్ పర్యటనకు ఆహ్వానించారు. చాలా తక్కువ మంది ప్రపంచ నాయకులకు దక్కిన గౌరవమది" అని ఆయన గుర్తుచేశారు.ప్రధాని మోదీ అయినా లేదా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అయినా, ప్రతి ఒక్కరికీ వారి సొంత అహం ఉంటుంది. కానీ, అతిపెద్ద అహం ట్రంప్. ఆ అహాన్ని ఎవరు డీల్ చేస్తారు, ఎలా చేస్తారనేది ప్రశ్న. బ్రిటన్ దీన్ని చేయగలిగింది

# వేములవాడ మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి.
## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.
## వేములవాడ లో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న విప్.





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని వేములవాడ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రోజున వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్స్ లో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రానున్న మున్సిపల్ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు అండగా ఉంటూ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో ఏకాభిప్రాయంతో సెలెక్ట్ అండ్ ఎలెక్ట్ పద్ధతిలో అభ్యర్థుల ఎంపిక ఉంటుందని తెలిపారు. 28 వార్డులలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. వేములవాడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి అవకాశం ఇవ్వాలని ప్రజలకు ప్రతి ఒక్కరు విజ్ఞప్తి చేయాలంటే తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని అందులో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డుల మంజూరు చేసిందని ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నమని తెలిపారు. రాష్ట్రంలోని రైతాంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు, దేశంలోని ఏ రాష్ట్రంలో ఏకకాలంలో రుణమాఫీ చేసిన దాఖలాలు లేవని తెలిపారు. గతంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చిన వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఒక్క అవకాశం కాంగ్రెస్ పార్టీకి ఇవ్వాలని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత 50 సంవత్సరాలుగా వేములవాడ పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్న చిరకాల కోరిక రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా సాగుతున్నాయని, గత ప్రభుత్వం రాజన్న ఆలయాన్ని అభివృద్ధి కేవలం రంగురంగుల వీడియోలో మాత్రమే చేపట్టారని అన్నాడు. కెసిఆర్ రాజన్న తంతల మీద మాట్లాడుతూ నా లగ్గం ఇక్కడే అయింది, ఏటా 100 కోట్ల రూపాయలు ఇస్తానని రాజన్న భక్తులను మోసం చేసిండు అన్నారు. కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 150 కోట్లతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.ఆనాడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాజన్న ఆలయ అభివృద్ధి, వేములవాడ పట్టణ అభివృద్ధి రెండు కండ్లలాగా ముందుకు పోతున్నమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని వేములవాడలో ఎమ్మెల్యేగా, మీ బిడ్డగా ఉన్నానని నాకు చెయ్యి తిరిగే వారిని మునిసిపల్ ఎన్నికలలో గెలిపించి వేములవాడ మున్సిపల్ చైర్మన్ గా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి వేములవాడ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 2015 సంవత్సరంలో తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి వదిలేసారని, కానీ పలు సందర్భాల్లో మూడవ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయినట్లు వీడియోలు తీసుకొని ప్రజలను మభ్యపెట్టారని ఆరోపించారు. ప్రజా పాలన ఏర్పడిన తర్వాత మూడవ బ్రిడ్జి పనులు ప్రారంభం అయ్యాయని త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. పట్టణంలో సుమారు 2000 మంది అడుగుజాగాలేని ప్రజలకు స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. 10 కోట్లతో మురుగునీరు గుడి చెరువు, మూలవాగులో మురికి నీరు కలవకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి చేస్తున్న క్రమంలో భీమేశ్వర ఆలయంలో భక్తులకు దర్శనాలకు ఏర్పాట్లు చేస్తే కొందరు భక్తులు వస్తారా అని మాట్లాడారని కానీ నేడు గత మూడు నెలలుగా లక్షలాదిమంది భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు వస్తున్నారని తెలిపారు. వేములవాడను పర్యాటక రంగంలో అభివృద్ధి చేస్తున్నానని మొన్నటి రోజున గుడి చెరువులో బోటింగ్ ఏర్పాటు కోసం ఒక కోటి 40 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే నాంపల్లిలో రోప్ వే, ఎయిర్ క్రాఫ్ట్ ఏర్పాటు చేస్తామన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్న ఆలయ అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, మంత్రులు త్వరలోనే వేములవాడకు వచ్చి పనులను పర్యవేక్షిస్తారని తెలిపారు. వేములవాడ పట్టణంలో 42 కుల సంఘాలకు సుమారు ఆరు లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మీ ఎన్నికల్లో మీ గెలుపు కోసం కష్టపడతానని తెలిపారు. వెనుకబడిన వేములవాడను అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు. ఎన్నికలలో సమిష్టిగా పనిచేసి ప్రతిపలు చేసిన దృశప్రచారాన్ని తృప్తి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగర వెంకటస్వామి, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొడ్డి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, బింగి మహేష్, నామాల పోశెట్టి, దుర్శట్టి అరుణ్ తేజ చారి, నామాల లక్ష్మీ రాజం, పీర్ మహ్మద్, వలి మమ్మద్, పులి రాంబాబు గౌడ్, ముప్పిడి శ్రీనివాస్, ముప్పిడి శ్రీధర్, ఖమ్మం గణేష్, తోట రాజు, తోటలహరి, మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో బహిర్గతం అవుతున్న లుకలుకలు

## వర్గ పోరులో సతమతమవుతున్న ఆందోల్- జోగిపేట మున్సిపాలిటీ
## పార్టీ నుండి బయటకు వెళ్లకుండా క్యాడర్ ని కాపాడుకోవాలనే తాపత్రయంలో కాంగ్రెస్ నాయకులు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 09 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** డిసెంబర్ నెలలో జరిగిన సర్పంచ్ ఎలక్షన్లకు కాంగ్రెస్ మద్దతు దారులు, అయినా సర్పంచ్,వార్డ్ మెంబర్లు, ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ గెలవడంతో, రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ ఎన్నికలకు రంగం సిద్ధం చేస్తున్న తరుణంలో, అందోల్ నియోజకవర్గంలో, కాంగ్రెస్ పార్టీ గ్రూపు విభేదాలు, నివురు గప్పిన నిప్పులా, ఎప్పుడు ఎప్పుడు అంటూ ఎదురు చూస్తున్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు,, 2012లో, ఆందోల్ - జోగిపేట,రెండు గ్రామాలు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ, మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం జరిగింది, అప్పటినుండి ఆందోల్ లో ఉన్న ఏకైక మునిసిపాలిటీ, మునిసిపాలిటీ అభివృద్ధికి, పెద్దపీట వేస్తూ, జిల్లాలోని అతిపెద్ద ఎడ్యుకేషన్ హబ్ గా, ఏర్పాటు చేయడం జరిగింది, ఇప్పుడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, నర్సింగ్ కాలేజీ హాస్పిటల్ ఏర్పాటు చేస్తూ, హెల్త్ హబ్ గా, నియోజకవర్గంలోని, ఆందోల్ -జోగిపేట, మున్సిపాలిటీ అభివృద్ధి వైపుకు, దూసుకుపోవడానికి ఎంతో కృషి చేస్తున్నారు, కానీ ఆందోల్- జోగిపేట లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, 30, సంవత్సరాల నుంచి పని చేస్తున్న, కాంగ్రెస్ నాయకులు, హెల్త్ మినిస్టర్ అయిన తర్వాత, వేరే పార్టీ నుండి వచ్చిన నాయకులను మొత్తం క్లీన్ షిప్ చేసి, కేవలం కాంగ్రెస్ అంటేనే అందోల్ ః ఆందోల్ః అంటేనే కాంగ్రెస్ అని, మున్సిపాలిలో ఉన్న దాదాపు 75 సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీలోని దామోదర్ రాజనర్సింహ నాయకత్వంలో, పనిచేయడం జరుగుతుంది గెలిచిన సంవత్సరం నుండి రాష్ట్ర ప్రభుత్వం,, చేపట్టబోయే మునిసిపల్ ఎన్నికలకు, ఆందోళనలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, గ్రూప్ తగాదాలు బహిర్గతం కాబోతున్నాయి, ఈ మధ్యనే ఇక్కడ దగ్గరలో ఉన్న ఒక దేవస్థానం వద్ద, ఒక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, తన గ్రూపు నాయకులు పార్టీ మారవద్దని, పార్టీలోనే ఉండాలని, మీ సేవలను పార్టీ గుర్తిస్తుందని, నాయకుల వద్ద మాట తీసుకున్నట్టు, ఆందోల్- జోగిపేట, మునిసిపాలిటీలో ప్రజలు గుసగుసలాడుతున్నారు, ఈ మధ్య పార్టీలోకి వచ్చిన కొందరు నాయకులు, ఇప్పించాలని వారి నాయకుల ద్వారా భేర సారాలు ప్రారంభించారు, ఈ పరిణామం ఎటువైపు దారితీస్తుందో అర్థం కాక, పార్టీ కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు, ఒకవైపు సీనియర్ నాయకులు, ఇంకోవైపు కొత్తగా వచ్చిన నాయకులు, వీరిద్దరితో జోగిపేటలో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులకు, తలనొప్పిగా మారింది, అంటూ ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు, ఇంత జరుగుతున్న, అందోల్,.- జోగిపేట, మున్సిపాలిటీ ముఖ్య నాయకులు, స్పందించకపోవడం గమనార్హం..

# తెలంగాణ కు కెసిఆర్ శ్రీరామ రక్ష,డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 9(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లిమండలం దామస్తపూర్ గ్రామం నుండి మాజీ సర్పంచ్ లు యాదవ రెడ్డి మరియు శాంత కుమార్, మాజీ ఉపసర్పంచ్ పరశురాం నాయక్×వార్డు మెంబర్లుపరుశురాం, మోహన్ రెడ్డి అంజయ్య, రవి నాయక్, గోవర్ధన్ పి ఏ సి ఎస్ మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి,విద్యా కమిటీ చైర్మన్ సంగయ్య,మాజీ రైతుబంధు సభ్యులు ,గోవర్ధన్ రెడి,నాయకులు జితేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, భుజంగ రెడ్డి, లక్యానాయక్, మోతిరామ్, బాష్యా నాయక్, సునీల్ నాయక్, రాజ్ కుమార్, కుదుస్, సల్లావుద్దీన్,లతో పాటు మరో 100 మంది బీజేపీ మరియు కాంగ్రెస్ పార్టీని వీడి... వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందిఈ మేరకు డాక్టర్ మెతుకు ఆనంద్,వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కెసిఆర్ చేసిన అభివృద్ధి మరియు సంక్షేమం అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రజల పట్ల చేస్తున్న నిర్లక్ష్యం వల్ల మళ్ళీ కెసిఆర్ గారే రావాలని కోరుకుంటూ బి ఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# బీసీ సబ్ ప్లాన్ ను తక్షణమే అమలు చేయాలి

## ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా టీఆర్పీ నేతల వినతి పత్రాల జోరు

## మల్లన్న ఆదేశాలను సక్సెస్ చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ నర్సయ్య గౌడ్

**ఖమ్మం ప్రతినిధి జనవరి 09 (ప్రజాబలం)** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం బిసి సబ్ ప్లాన్ ను తక్షణమే అమలు చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేస్తూ మండల స్థాయి రెవెన్యూ కార్యాలయాల్లో డివిజన్ స్థాయి కార్యాలయాల్లో కలెక్టర్ కార్యాలయాల్లో వినతి పత్రాలు జోరుగా అందిస్తుంది. ఉమ్మడి జిల్లాలో బుధవారం మొదలైన వినతి పత్రాలు గురువారం నాటికి దాదాపు







పూర్తిగా ప్రతి మండలకార్యాలయాలకు వినతి పత్రాలు విజయవంతంగా అందించినట్లు తెలుస్తుంది. తీన్మార్ మల్లన్న పిలుపుమేరకు జిల్లాలో రాజ్యాధికార పార్టీ నేత ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ ఇంచార్జ్ నరసయ్య గౌడ్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో చీమలదారి విశ్వనాథం,పెద్దప్రోలు కోటేశ్వరరావు, మహేష్ నేతృత్వంలో ఖమ్మం జిల్లాలో ప్రతి రెవిన్యూ కార్యాలయాలకు  వినతి పత్రాలు అందించగా  భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మల్లెల వీరనారాయణ,బొడ్డు ఏసుబాబు నేతృత్వంలో ప్రతి మండల కార్యాలయానికి రాజ్యాధికారి పార్టీ నేతల వినతి పత్రాలు అందజేశారు వివరాలు ఇలా ఉన్నాయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు మల్లెల వీరనారాయణ, బొడ్డు ఏసుబాబు , బుర్ర ప్రశాంత్,  మహిళా అధ్యక్షులు రాలు స్రవంతి,మహిళా ప్రధాన కార్యదర్శి జాన్ విక్టోరియా, మహిళా కార్యదర్శి మహిళా దారావత్ లక్ష్మి తదితరులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేయగా మండల స్థాయిలో రాజ్యాధికార పార్టీ మండల నేతలు ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలు అందించి రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న పిలుపును విజయవంతం చేసి మల్లన్న గారి పిలుపు విజయవంతం చేసినట్లు పార్టీ నేతలు తెలుపుతున్నారు

# ఇసుక మాఫియా ఆరోపణలు రుజువైతే పాలకవర్గం మొత్తం రాజీనామాకు సిద్ధం.

## మల్లారం సర్పంచ్ సవాల్. ప్రజారోగ్యం కోసమే అటువైపుగా వ్యర్థాల తొలగింపు,
## దీనిని రాజకీయం చేయడం సిగ్గుచేటు.
## బి ఆర్ ఎస్ నేతల వ్యాఖ్యలు అర్థరహితం, అక్రమాలకు పాల్పడితే ప్రజా కోర్టులో శిక్షకు  సిద్ధం.
## చెక్ డ్యామ్ కూల్చివేత అనేది పచ్చి అబద్ధం, రాజకీయ లబ్ధి కోసమే అసత్య ప్రచారాలు.
## ప్రభుత్వ విప్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే బురద జల్లుతున్నారు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలో ఇసుక మాఫియా కోసం చెక్ డ్యామ్ కూల్చివేశారు అంటూ బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారని మల్లారం గ్రామ సర్పంచ్ సంగం అర్పి తవీరారెడ్డి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండా మాట్లాడితే ప్రజలు బుద్ధి చెప్తారు అని హెచ్చరించారు. గతంలోనే సదరు చెక్ డ్యాం నిర్మాణం వరదల వల్ల కోతకు గురి అయిందని, ఇటీవల జెసిబి అటువైపు వెళ్లిన సమయంలో అది మరింత శిథిలావస్థకు చేరుకుందే తప్ప ఎవరూ కావాలని కూల్చివేతలకు పాల్పడలేదని స్పష్టం చేశారు. గ్రామంలోని వడ్డెర కాలనీవాసులు కోళ్ల వ్యర్థాలు, మటన్ వ్యర్థాల వల్ల దుర్వాసన వస్తుందని వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఫిర్యాదు చేయడంతో ప్రజా ఆరోగ్యం దృష్టి ఆ వ్యర్థాలను గ్రామ శివారులోని పాడుబడిన బావిలో పూడ్చివేయడానికి రహదారిని ఉపయోగించుకున్నారని వివరించారు. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది నేతృత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే ఓర్వలేకే బీఆర్ఎస్ నేతలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డ్యామ్ లు నాణ్యత లోపంతో కొట్టుకుపోతే, రైతుల ప్రయోజనాల దృష్టితో ఆది శ్రీనివాస్ వాటిని పునర్నిర్మించి సాగునీటి కష్టాలు తీరుస్తున్నారని కొనియాడారు. గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలను సాదారులతో సహా నిరూపించడానికి తాము సిద్ధమని, దమ్ముంటే సమయం, సందర్భం చెప్పాలని సర్పంచ్ సవాల్ విసిరారు. ప్రస్తుతం మల్లారం చెక్ డ్యాం మరమతులు కూడా నీటిపారుదల శాఖ అధికారులు అనుమతితోనే నిర్మించినట్లు పేర్కొన్నారు. ఒకవేళ తాము ఇసుక మాఫియాకు పాల్పడిన లేదా ఏదైనా చట్ట వ్యతిరేక పనులు చేసినట్లు రుజువైతే గ్రామ సర్పంచ్ తో పాటు పాలకవర్గం మొత్తం రాజీనామా చేయడానికి సిద్ధమని వారు స్పష్టం చేశారు.  ఈ సమావేశంలో సర్పంచ్, ఉపసర్పంచ్ కొంపెల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ 15 రోజుల హుండీ లెక్కింపు.





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 15 రోజుల కాలంలో భక్తులు సమర్పించిన కానుకలను శుక్రవారం రోజున లెక్కించడం జరిగింది. ఇట్టి హుండీ లెక్కింపులో నగదు రూపాయలు 1 కోటి 15 లక్షల 17వేల 894, ఆదాయం సమకూరింది. మిశ్రమ బంగారం: 32 గ్రాములు, మిశ్రమ వెండి: 3 కిలోల 100 గ్రాములు. ఈ హుండీ  లెక్కింపు ఆలయ ఈవో రమాదేవి, కరీంనగర్ ఏసి ఆఫీస్ రాజమోళి, ఆలయ ఇంచార్జ్ ఏఆర్ ఇన్స్పెక్టర్ సురేష్, ఏ ఆర్ సబ్ ఇన్స్పెక్టర్ సాయికిరణ్, పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, అధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ ఇబ్బందుతోపాటు రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# వేములవాడలో అట్టహాసంగా 3వ పటేల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం.

## మూడు రోజులపాటు జరగనున్న మ్యాచులు.
## ఉత్సాహంగా పాల్గొన్న పటేల్ యూత్ ఫోర్స్.
## తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణ కేంద్రంలో అట్టహాసంగా మూడవ పటేల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్లు శుక్రవారం రోజున ప్రారంబించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ హాజరై టాస్ వేసి క్రికెట్ మ్యాచ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు. కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపు సామాజిక వర్గాన్ని ఒక తాటిపైకి చేర్చడం కోసం ప్రతి సంవత్సరం క్రికెట్ ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 50 టీములు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఇట్టి క్రికెట్ మ్యాచ్ లలో యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. గెలుపొందిన విజేతలకు మూడవ రోజున బహుమతి ప్రధానం, కప్ అందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



కొండ దేవయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపు పటేల్ సోదరులను ఒక తాటిపైకి తేవడానికి వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని, 33 జిల్లాలలో యువతి, యువకులు స్పోర్ట్స్ లో రాణించాలని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కరాటే శిక్షణలో ప్రతి సంవత్సరం సుమారు 2000 మంది పిల్లలకు కరాటే లో శిక్షణ తీసుకుంటున్నారు అని తెలిపారు. మున్నూరు కాపు సత్రంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందన్నారు. పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటు నిర్వహించడం వల్ల యువతలో చైతన్య వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మాజీ సర్పంచ్ పొలాస నరేందర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మారం కుమార్ పటేల్, మున్నూరు కాపు సత్రం ట్రస్ట్ మెంబర్ కూరగాయల మల్లేశం పటేల్, మరాఠీ సత్తయ్య పటేల్, చిందం రమేష్, సంపత్ కుమార్ పటేల్, మడిపల్లి శ్రీనివాస్ పటేల్, సంపత్ పటేల్, అమీర్ శెట్టి భూమిరెడ్డి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 9:**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు  అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని  మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శ ు ం క్రవారం కలెక్టరేట్ విసి హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి డిఆర్ఓ హరిప్రియతో కలిసి సమావేశమయ్యారు.  ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలకు కలెక్టరేట్ ప్రాంగణంలో రంగు రంగు పూలతో స్టేజిని అందంగా ముస్తాబు చేయాలని జిల్లా ఉద్యానశాఖ, విద్యాశాఖ వారు విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని  అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, ప్రజల కోసం వేడుకలను తిలకించేందుకు వీలుగా ఉండేలా షామియానాలు (టెంట్లు), కుర్చీలు, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఈ విషయంలో పూర్తి బాధ్యత తీసుకొని ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. జాతీయ  జెండా ఆవిష్కరణ, గౌరవ వందనం, ప్రసంగానికి సమాచారశాఖ వారు మైకు పిఏ సిస్టం అమర్చాలన్నారు.వేడుకలు ముగిసేంత వరకు నిరంతరాయంగా విద్యుత్తు ఉండేలా చూడాలని విద్యుత్తు శాఖ వారిని ఆదేశించారు. కలెక్టరేట్ ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ కమీషనర్ చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల రాకపోకల సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన పనులను చేయాలని రోడ్లు, భవనాల శాఖ అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టరేట్ లోని గణతంత్ర వేడుకలు నిర్వహించేందుకు  కలెక్టరేట్ ప్రాంగణాన్ని సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ విజయరేందర్  రెడ్డి పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, సిపిఓ శేఖర్, ఉద్యాన శాఖాధికారి శ్రీధర్,  ఎస్సి, బిసి సంక్షేమ శాఖల అధికారులు వినోద్ కుమార్,ఝాన్సీరాణి, సివిల్ సప్లై డిఎం సుగుణ బాయి, సివిల్ సప్లై జిల్లా అధికారి శ్రీనివాస్ రెడ్డి, పోలీస్, ఫైర్  శాఖల అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# కంచికచర్ల తహసీల్దార్ కార్యాలయంలో అగ్నిప్రమాదం


## పలు రికార్డులు అగ్నికి ఆహుతి

నందిగామ ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండల తహసీల్దార్ కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. ఘటనలో పలు రికార్డులు అగ్నికి ఆహుతి అయ్యాయి. తహశీల్దార్ ఆఫీస్ బయట చలి మంట వేయటం వలన నిప్పురవ్వలు కార్యాలయంలో ఉన్న రికార్డు గదిలో పడడంతో మంటలు చెలరేగినట్లు అనుమానం. అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేసింది.




**ముషీరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో ఓడియన్ మాల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మొదటి AI ఇంటిగ్రేటెడ్ మల్టీప్లెక్స్‌గా దీనిని తీర్చిదిద్దారు. ఈ ప్రారంభోత్సవంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ,పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కూమార్ గౌడ్ ,రాజ్యసభసభ్యులు ఎం.అనిల్‌కూమార్ యాదవ్ ,కాంగ్రెస్ నాయకులు రోహిణ్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# జనవరి 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు!



న్యూఢిల్లీ జనవరి 9 : వచ్చే ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపె ట్టేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో జనవరి 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. తొలిరోజు పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ఫిబ్రవరి 1న 2026-27 వార్షిక బడ్జెట్ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారు. అయితే ఈ సారి ఫిబ్రవరి 1 ఆదివారం రావడంతో బడ్జెట్ను ప్రవేశపెడతారా లేదా అనే సందేహాలు తలెత్తుతున్న క్రమంలో ఇప్పుడు సర్వత్రా చర్చ నడుస్తోంది. మరోపక్క ప్రభుత్వం ప్రవేశపెట్టే ఈ బడ్జెట్పై మధ్య తరగతి ప్రజలు, రైతులు, యువ? కోటి ఆశలు పెట్టుకు న్నారు. ఏటా ఫిబ్రవరి 1న బడ్జెట్ను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. 2017 నుంచి ఇదే సంప్రదాయం కొనసాగుతోంది. అయితే, ఈ సారి ఫిబ్రవరి 1న ఆదివారం రావడం, ఆ రోజు సెలవు దినం కావడంతో బడ్జెట్ ప్రవేశ పెడతారా..? లేదా? అనే దానిపై సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వం బడ్జెట్ను ఫిబ్రవరి 2న ప్రవేశపెట్టొచ్చన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఈ అంశం ఆసక్తికరంగా మారింది. అయితే, దీనిపై కేబినెట్ కమిటీ నిర్ణయం తీసుకుం టుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. అయితే, వారాంతాల్లోబడ్జెట్ ప్రవేశపెట్టడం కొత్తే కాదు. 2016లో తొలిసారి అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వార్షిక బడ్జెట్ను ఆదివారమే ప్రవేశపెట్టారు. ఆ తరువాత 2025లో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం బడ్జెట్ను ప్రవేశపెట్టారు. గతంలో ఆదివా రాల్లో పార్లమెంట్ సమావేశమైన సందర్భాలూ ఉన్నాయి. కరోనా సమయంలో (2020), అలాగే పార్లమెంట్ తొలి సమావేశం 60వ వార్షికోత్సవం సందర్భంగా 2012, మే13న ఆదివారం సభజరిగింది. ఈ లెక్కన పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరిస్తే, ఆదివారం కూడా బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం లేకపోలేదు.

## ఫాతిమా షేక్ కు సీఎం రేవంత్ నివాళులు

హైదరాబాద్ సంఘ సంస్కర్త, సావిత్రిబాయి పూలే సహోపాధ్యాయి, బాలికా విద్య, మహిళల అభ్యున్నతికి కృషి చేసిన వైతాళికురాలు ఫాతిమా షేక్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహనీయురాలికి ఘనంగా నివాళులు అర్పించారు. ఆధునిక భారత తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలిగా ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని స్మరించుకున్నారు.

# బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షుడు టి. ఉమామహేంద్ర నాయకత్వంలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సంస్థాగత సమావేశం






**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** శుక్రవారంనాడు బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షుడు టి. ఉమామహేంద్ర నాయకత్వంలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సంస్థాగత సమావేశం జరిగింది, రాష్ట్ర నాయకుడు పాపారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గోల్కొండ జిల్లా జిల్లా ఇన్‌చార్జ్ శ్రీధర్ సమక్షంలో ఈ సమావేశం జరిగింది. గోల్కొండ జిల్లా అంతటా ఉన్న అన్ని బిజెపి బూత్ కమిటీల 11+1ని బలోపేతం చేయడం ఈ సమావేశం యొక్క ప్రాథమిక లక్ష్యం. బూత్ స్థాయి సంస్థాగత నిర్మాణం, పార్టీ కార్యకర్తల మధ్య సమన్వయం మరియు అట్టడుగు స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఉద్దేశించిన భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలపై వివరణాత్మక మరియు నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. అనేక మంది సీనియర్ నాయకులు మరియు ఎన్నికైన ప్రతినిధులు పాల్గొని పార్టీ పనితీరు మరియు ప్రచారాన్ని మెరుగుపరచడానికి విలువైన సలహాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన నాయకులు: ఉమా , డా. సురేఖా ఓం ప్రకాష్ కార్పొరేటర్ , రాకేష్ జైస్వాల్ , కార్పొరేటర్ శ్రీమతి శశికళ , కార్పొరేటర్ సురేందర్ , ప్రధాన కార్యదర్శి శ్రీకృష్ణ , ప్రధాన కార్యదర్శి అనంతకృష్ణ , ప్రధాన కార్యదర్శి వినయ్ సింగ్ , రఘునందన్ యాదవ్ శివరత్నం అమర్ సింగ్ , క్రాంతి సాగర్ , రమేష్‌లాల్ యాదవ్ గణేష్ యాదవ్, నరహరి, నటరాజ్ నామధారి 19 డివిజన్ల అధ్యక్షులు పలువురు సీనియర్ పార్టీ నాయకులు మరియు అంకితభావంతో పనిచేసే కార్యకర్తలు గోల్కొండ జిల్లాలో బలమైన మరియు ప్రభావవంతమైన బిజెపి సంస్థను నిర్ధారించడానికి క్రమశిక్షణ, సమన్వయం మరియు ప్రజల-కేంద్రీకృత కార్యక్రమాల యొక్క ప్రాముఖ్యతను నాయకత్వం నొక్కి చెప్పింది.

# ముధోల్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపి తరఫున గెలిచిన సర్పంచ్ అభ్యర్థుల సన్మానం



**ప్రజాబలం ప్రతినిధి** నిర్మల్ జనవరి 9 ;ముధోల్ అసెంబ్లీ నియోజకవర్గం భైంసా లోని ఎస్.ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పాటిల్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ::నూతనంగా గెలుపొందిన.. సర్పంచ్, ఉప-సర్పంచ్, వార్డ్ సభ్యుల - ఆత్మీయ సన్మాన సభలో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత, నిర్మల్ శాసనసభ్యులు ఆలేటి మహేశ్వర్ రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్, అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నల్ల రమేష్, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్, పట్టణ అధ్యక్షులు రావుల రాము, మండల అధ్యక్షులు, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డ్ సభ్యులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చింతమనేనికి చిక్కులు

ఏలూరు, జనవరి 9, పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు నియోజకవర్గం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. వైసీపీ నుంచి నేతలను చేర్చుకోవడమే కాకుండా వారికే ప్రాధాన్యత దక్కుతుండటాన్ని చింతమనేని ప్రభాకర్ జీర్ణించుకోలేకపోతున్నారు. ఆళ్లనాని తో పాటు ఏలూరు కార్పొరేషన్ మేయర్ కుటుంబం టీడీపీలో చేరే సమయంలోనే చింతమనేని ప్రభాకర్ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. తాము గత ఐదేళ్ల పాటు ఎన్నో కేసులు ఎదుర్కొని, వారి చేత మాటలు పడి.. పోలీస్ స్టేషన్ కు వెళ్లి, చివరకు జైలు జీవితం కూడా గడిపి వస్తే నేడు అధికారం కోల్పోయిన వెంటనే వారిని పార్టీలో చేర్చుకోవడంపైన కూడా చింతమనేని ప్రభాకర్ అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలిసింది.చింతమనేని ప్రభాకర్ మామూలుగా దూకుడుగా ఉండేవారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం తన నియోజకవర్గం పరిధిలో మాత్రమే ఆయన రెస్పాండ్ అవుతున్నారు. అందులోనూ వైసీపీ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి విషయంలోనే ఆయన యాక్టివ్ గా కనిపిస్తున్నారు తప్పించి జిల్లాలో జరుగుతున్న రాజకీయ పరిణామాల పట్ల ఆయన అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలిసింది. జనసేన ఎమ్మెల్యేలతో పాటు టీడీపీ నాయకత్వం కూడా వైసీపీ నేతలకు ప్రాధాన్యత ఇవ్వడమేంటని చింతమనేని వర్గీయులు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్నిబాధలు పడి, జెండాను వదలకుండా పార్టీ కోసం పనిచేస్తే చివరకు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆనందం లేకుండా పోయిందని అంటున్నారు.అందుకే చింతమనేని ప్రభాకర్ అధినాయకత్వానికి కూడా ఇటీవల కాలంలో టచ్ మి నాట్ అన్న తరహాలోనే ఉన్నారు. ఏదైనా పార్టీ కేంద్ర కార్యాలయం పిలుపు మేరకు ఆయన పనిచేసుకుంటూ వెళుతున్నారు. అయితే త్వరలో సంక్రాంతి పండగ వస్తుండటంతో ఆయన ఆ బిజీలో ఉన్నారని, చింతమనేని ప్రభాకర్ ప్రత్యేకంగా సంక్రాంతి పండగకు ప్రత్యేకంగా బరులను ఏర్పాటు చేసి కోడి పందేలను నిర్వహిస్తుండటం సంప్రదాయంగా వస్తుంది. అందుకోసమే ఆయన కొంత రాజకీయాలకు దూరంగా ఉన్నారని సన్నిహితులు చెబుతున్నారు. మొత్తం మీద చింతమనేని ప్రభాకర్ మాత్రం 2014 నుంచి 2019 వరకూ ఉన్న తరహాలో ఇప్పుడు ఉండటం లేదన్నది మాత్రం పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్న విషయం.

# రాజధాని రచ్చ...

విజయవాడ, జనవరి 9, ఆంధ్రప్రదేశ్ లో మరోసారి రాజధాని అమరావతి హాట్ టాపిక్ గా మారింది. రెండో విడత భూ సమీకరణ జరుగుతున్న నేపథ్యంలో వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. మరోసారి ఏపీ రాజకీయాల్లో వేడిని పుట్టించాయి. వైఎస్ జగన్ ఈ సమయంలో రాజధాని అమరావతిపై వ్యాఖ్యలు చేయడం కొంత ప్రభుత్వాన్ని కూడా ఇబ్బందుల్లోకి నెట్టినట్లయింది. దీంతో వైఎస్ జగన్ కు మంత్రులు కౌంటర్ ఇస్తున్నారు. . విజయవాడ, గుంటూరుకు నలభై కిలోమీటర్ల దూరంలో రాజధాని అమరావతి ఉందని తెలిపారు. రాజ్యాంగంలో రాజధాని అనే పదం ఎక్కడా లేదని జగన్ అన్నారు. నదీపరీవాహక ప్రాంతంలో రాజధాని నిర్మాణం చేయడం సరికాదని వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు. అక్కడ నగరం నిర్మించాలనుకోవడం సరికాదని జగన్ వ్యాఖ్యానించారు. అమరావతిలో మౌలిక సదుపాయాలు లేవని జగన్ అన్నారు.అక్కడ నీరు, విద్యుత్తు, రహదారి సౌకర్యం కూడా లేదని వైఎస్ జగన్ అన్నారు. ముఖ్యమంత్రి ఎక్కడ కూర్చుని పనిచేస్తే అదే రాజధాని అవుతుందని వైఎస్ జగన్ అన్నారు. అమరావతి రాజధానిగా అనువైన ప్రదేశం కాదని వైఎస్ జగన్ అన్నారు. అసలు మౌలిక సదుపాయాలు లేని చోట రాజధాని నిర్మాణం చేయడం సరికాదని తెలిపారు. రివర్ బేసిన్ లో నిర్మాణాలు చేపట్టడం సరికాదని జగన్ వ్యాఖ్యానించారు. భవనాలు కట్టుకోవాలన్నా అనుమతి కావాల్సి ఉంటుందని జగన్ వ్యాఖ్యానించారు. గుంటూరు - విజయవాడ మధ్య రాజధాని నిర్మాణం చేపట్టి ఉంటే బాగుండేదని జగన్ అభిప్రాయపడ్డారు. అయితే మంత్రి నారాయణ మాట్లాడుతూ జగన్ కు రాజధాని పై అవగాహన లేదని అన్నారు.నదీ గర్భంలో నిర్మాణాలు చేపడతామని మంత్రి నారాయణ ప్రశ్నించారు. గతంలో శాసనసభలో అమరావతి లో రాజధాని నిర్మాణంపై జగన్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ఉపయోగించుకోవడం కోసమేనన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. దీంతో మరోసారి రాజధాని రచ్చ మొదలయింది. రైతుల్లో నెలకొన్న అసంతృప్తి రెండో విడత భూ సమీకరణ నేపథ్యంలో మొదటి సారి చేసిన భూ సమీకరణ చేసిన దాంట్లోనే అభివృద్ధిచేయలేన్న అభిప్రాయం వినిపిస్తున్న సమయంలో ఈ వ్యాఖ్యలు కలకలం రేపాయి. అమరావతి పనులు వేగం పుంజుకున్న సమయంలో ఓర్చుకోలేక జగన్ ఈ రకమైన దాడికి రాజధానిపై దిగారని మంత్రులు విరుచుకుపడుతున్నారు. మొత్తం మీద మరోసారి అమరావతి రాజధాని రాజకీయంగా రచ్చగా మారింది.

# కవ్విస్తున్న చైనా

న్యూఢిల్లీ, జనవరి 9, (న్యూస్ పల్స్) భారత్‌తో మంచిగా ఉన్నట్లు నటిస్తూనే వెనుక గోతులు తవ్వే చర్యలో చైనా ఎప్పుడూ ముందు వరుసలోనే ఉంటుంది. తాజాగా పాకిస్థాన్, చైనా సంబంధాలు బలోపేతమయ్యాయంటూ బలుచిస్థాన్ మానవ హక్కుల కార్యకర్త మీర్ యార్ బలూచ్.. భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌కు లేఖ రాయడం చర్చనీయాంశంగా మారింది. చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (సీపెక్) ప్రాజెక్టు చివరి దశకు చేరుకుందని.. ఈ క్రమంలో తన పెట్టుబడులను కాపాడుకోవడానికి వ్యూహాత్మకంగా వ్యహరిస్తున్న చైనా నేరుగా తన సైన్యాన్ని బలూచిస్థాన్ గడ్డపై దింపేందుకు సిద్ధమవుతోందని లేఖలో రాసుకొచ్చారు.బలూచిస్థాన్‌లో చైనా సైనిక ఉనికి కేవలం స్థానిక ప్రజల సమస్య మాత్రమే కాదని, దీనివల్ల భారత్‌కు కూడా ప్రమాదం పొంచి ఉందన్నారు. బలూచిస్థాన్ రక్షణ, తమ దళాల సామర్థ్యాలను బలోపేతం చేయకపోతే దీర్ఘకాలంలో చైనా దళాలు మోహరించే అవకాశముందని, ఇదే జరిగితే భారత్ సరిహద్దులో భద్రతా సవాళ్లు ఊహించని రీతిలో పెరుగుతాయని హెచ్చరించారు. బలూచిస్థాన్ రక్షణకు హానీ కలిగించే ఇలాంటి అపవిత్ర కూటమిని అడ్డుకోవడానికి భారత్, బలూచిస్తాన్ మధ్య పరస్పర సహకారం అవసరమన్నారు.పాక్‌తో కలిసి చైనా పన్నుతున్న కుయుక్తులను అడ్డుకోవడంలో బలూచిస్థాన్ పూర్తి మద్దతు భారత్‌కే ఉంటుందని మీర్ యార్ బలూచ్ చెప్పడం ముదావహం. అయితే చైనా మనపై కవ్వింపు చర్యలకు పాల్పడడం ఇదేమీ తొలిసారి కాదు. రెండు రోజుల కిందట చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి.. గతేడాది మేలో జరిగిన భారత్-పాక్ యుద్ధాన్ని ఆపేందుకు చైనా మధ్యవర్తిత్వం వహించిం దంటూ పేర్కొనడం ఆసక్తి కలిగించింది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాక్ సైన్యం వాడిన ఆయుధ సామగ్రిలో చైనా సరఫరా చేసినవే ఎక్కువగా ఉన్నాయని, దాని విలువ 81 శాతమని కూడా తేలింది.ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అవకాశం వచ్చినప్పుడల్లా భారత్, పాక్ యుద్ధాన్ని తానే ఆపానంటూ పేర్కొన్న ప్రతీసారి భారత్ ఖండిస్తూనే వచ్చింది. ఇక బ్రహ్మపుత్ర నదిపై 15.27 లక్షల కోట్ల రూపాయల ఖర్చుతో ప్రపంచంలోనే అతి పెద్ద ఆనకట్టను నిర్మిస్తున్నట్టు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రకటన చేశారు. ఈ ఆనకట్ట వల్ల బ్రహ్మపుత్రలో భారత్ వాటాకు గండిపడడంతో పాటు మన దేశంలోని ఈశాన్య రాష్ట్రాలకు వరద ముప్పు పెరిగే అవకాశముంటుంది.ఈ విషయమై భారత్ గతంలోనే చైనాను హెచ్చరించింది. ఇక మనతో సరిహద్దుల్లో అకారణంగా వైరానికి దిగడం చైనాకు అలవాటే. గతంలో గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణే ఇందుకు ఉదాహరణ. అంతేకాదు చైనాకు సరిహద్దు ప్రాంతంగా ఉన్న అరుణాచల్ ప్రదేశ్ తమదేనంటూ పదే పదే ప్రచారం చేసుకునే చైనా అందులోని కొన్ని గ్రామాల పేర్లు అనైతికంగా మార్చే ప్రయత్నాలు చేసి అప్రతిష్టను మూటగట్టుకుంది. చైనా తలపెట్టిన ప్రాజెక్టులు, ఆనకట్టలు అన్నీ పొరుగుదేశాల హక్కులను కాలరాసేవే.చైనా ప్రాబల్య కాంక్షవల్ల భారత్ సహా పొరుగు దేశాలన్నీ ఇబ్బందులకు గురవుతున్నాయి. మహామార్గం వన్ రోడ్డు వన్ బెల్ట్ ప్రాజెక్టు పేరిట భూటాన్, నేపాల్, తదితర పొరుగు రాష్ట్రాల్లో భూభాగాలను కాజేసే యత్నాలను చైనా ఇదివరకే ప్రారంభించింది. ఒకవైపు పాకిస్థాన్, మరోవైపు బంగ్లాదేశ్ తమ ధోరణితో ఇబ్బంది కలిగిస్తున్న వేళ తాజాగా చైనా కూడా తోడవ్వడంతో భారత్ జాగ్రత్తగా ఉండాల్సిన అవసరముంది.

# ఏపీలో ఆరు స్థానాలకు ఉపఎన్నికలు

విజయవాడ, జనవరి 9, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి పెను సంచలనం రేగే సూచనలు కనిపిస్తున్నాయి. వైసీపీకి చెందిన కనీసం ఆరుగురు ఎమ్మెల్యేల సభ్యత్వంపై అనర్హత వేటు పడే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే ఆరు స్థానాలకు ఉపఎన్నికలు వచ్చే వీలుందని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండానే జీతభత్యాలు, అలవెన్సులు తీసుకుంటున్న ఎమ్మెల్యేల వ్యవహారంపై శాసనసభ ఎథిక్స్ కమిటీ ఇప్పటికే సీరియస్ అయింది.ఎథిక్స్ కమిటీ సమావేశంలో చైర్మన్ మండలి బుద్ధప్రసాద్ నేతృత్వంలో వైసీపీ ఎమ్మెల్యేల గైర్హాజరీపై కీలక చర్చ జరిగింది. నిబంధనల ప్రకారం, స్పీకర్ అనుమతి లేకుండా వరుసగా 60 రోజుల పాటు సభకు హాజరుకాకపోతే సదరు సభ్యత్వంపై అనర్హత వేటు వేసే అధికారం సభకు ఉంటుంది. వచ్చే అసెంబ్లీ సమావేశాల నాటికి ఈ 60 రోజుల గడువు పూర్తి కానుండటంతో, వారి సభ్యత్వాన్ని రద్దు చేయాలని కమిటీ సిఫారసు చేసే అవకాశం ఉంది. సభకు రాకుండా ప్రజాధనాన్ని జీతాలుగా తీసుకోవడం నైతికంగా తప్పని, దీనిపై ప్రజాభిప్రాయ సేకరణ కూడా చేపట్టాలని కమిటీ భావిస్తోంది.ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తామన్న మొండి వైఖరి ఇప్పుడు వైసీపీ ఎమ్మెల్యేలకు శాపంగా మారేలా ఉంది. అసెంబ్లీకి వెళ్లడం అనేది ఎమ్మెల్యేల హక్కు మాత్రమే కాదు, అది వారి ప్రాథమిక బాధ్యత. ప్రజలు తమ సమస్యల కోసం గొంతు వినిపిస్తారని నమ్మి ఓటు వేస్తే, పదవుల్లో ఉండి సభకు దూరంగా ఉండటంపై ప్రజల్లోనూ వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఒకవేళ ఇదే కారణంతో అనర్హత వేటు పడి ఉపఎన్నికలు వస్తే, ప్రజా బాధ్యతను విస్మరించారు అనే నిందతో ప్రజల వద్దకు వెళ్లడం ఆ నేతలకు గడ్డు కాలమే అవుతుంది. ఈ పరిణామాలు అధికార కూటమికి రాజకీయంగా కలిసివచ్చేలా ఉన్నాయి. ఆరు స్థానాల్లో ఉపఎన్నికలు వస్తే, వైసీపీ ఎమ్మెల్యేల గైర్హాజరీని ప్రధాన అస్త్రంగా మార్చుకుని కూటమి ప్రచారం చేసే అవకాశం ఉంది.వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ విషయంలో న్యాయపోరాటం చేసే అవకాశం ఉంది. కానీ రాజ్యాంగపరంగా స్పీకర్ నిర్ణయమే తుది నిర్ణయం కావడంతో అక్కడ ఊరట లభించడం కష్టమే. అయితే, తన ఎమ్మెల్యేలపై వేటు వేస్తే దానికి నిరసనగా మిగిలిన ఎమ్మెల్యేలతో కూడా రాజీనామా చేయించి ప్రజాతీర్పు కోరే సాహసోపేత నిర్ణయం జగన్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రాబోయే బడ్జెట్ సమావేశాల నాటికి ఈ వ్యవహారం ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ఎథిక్స్ కమిటీ ఇప్పటికే ఎమ్మెల్యేల వివరణ కోరాలని నిర్ణయించింది. వారు ఇచ్చే సమాధానం సంతృప్తికరంగా లేకపోతే కఠిన చర్యలు తప్పవు. ఒకేసారి ఆరు స్థానాల్లో ఉపఎన్నికలు రావడం అంటే అది మినీ సాధారణ ఎన్నికల తరహాలోనే ఉంటుంది. ఇది రాష్ట్ర రాజకీయాల్లో ఎవరికి అనుకూలంగా మారుతుందో, ప్రజలు ఎవరి వైపు నిలుస్తారో అన్నది ఆ ఉపఎన్నికలతో తేలిపోతుంది.

# ఎన్.సి.ఎల్.టి. సీనియర్ కౌన్సెల్ గా హరీష్ రెడ్డికి పదోన్నతి



హైదరాబాద్, జనవరి 9: మన్సూరాబాద్ కు చెందిన సీనియర్ న్యాయవాది కె. హరీష్ రెడ్డి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ లో సీనియర్ కౌన్సెల్ గా పదోన్నతి పొందారు. గత ఆరు సంవత్సరాలుగా ఎన్.సి.ఎల్.టి. కౌన్సెల్ గా సేవలు అందిస్తున్న హరీష్ ను సీనియర్ స్టాండింగ్ కౌన్సెల్ గా నియమిస్తూ కేంద్ర న్యాయవ్యవహారాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ నుంచి కంపెనీ లా ట్రిబ్యునల్ కు సంబంధించిన కేసులలో కేంద్ర ప్రభుత్వం తరఫున ఆయన వాదనలు వినిపిస్తారు. ఈ ట్రిబ్యునల్ లో ఆయనతో పాటు మరో నలుగురు న్యాయవాదులు సభ్యులుగా ఉంటారు. తనకు గుర్తింపునిచ్చి పదోన్నతి కల్పించిన కేంద్రంలోని నరేంద్ర మోడి ప్రభుత్వానికి హరీష్ ధన్యవాదాలు తెలిపారు.విద్యార్థి దశ నుంచే జాతీయవాద ఉద్యమాల్లో పాల్గొని, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) పూర్తిసమయ కార్యకర్తగా విజయవాడ కేంద్రంగా మూడేళ్లపాటు సేవలు అందించారు. ప్రస్తుతం ఆయన న్యాయవాద పరిషత్ నగర కార్యదర్శిగా ఉన్నారు. మూడు దశాబ్దాలకు పైగా ప్రధానంగా రంగారెడ్డి జిల్లా కోర్టులలో న్యాయవాదిగా సేవలు అందిస్తున్న హరీష్ రెడ్డి పలు సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన పదోన్నతి పొందిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా కోర్టుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, కార్యదర్శి కార్తిక్, భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి, నాగోల్ కార్పొరేటర్ సురేందర్ యాదవ్, రామకృష్ణాపురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు

## మానవత్వం మిగిలే ఉంది అని రూపించిన దాతలు. బాధితునికి మెరుగైన వైద్యం కోసం 10 వేల ఆర్థిక సాయం అందజేత. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన నాంపల్లి గ్రామానికి చెందిన శనిగారపు షైన్ కు ఉండడానికి కూడా సొంత ఇల్లు లేక వేరే వాళ్ళు కట్టి విడిచిపెట్టిన ఇంట్లో ఉంటూ అనారోగ్యంతో ఉన్న షైన్ ను ఆ ఇంట్లో అతన్ని పడవేశారు. ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న క్రమంలో విధి వక్రీకరించి అతనికి కుడి చేయి, కాలు పడిపోయింది. మెదడులో బ్లడ్ క్లాట్ అయి వేములవాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చూపిస్తే ఇక్కడ వైద్యం లేదు కరీంనగర్ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని డాక్టర్లు తెలపడంతో అతని చేతిలో చిల్లి గవ్వలేక మెరుగైన వైద్య కోసం ఎదురుచూస్తున్న నాంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద షైన్ కు మీ వంతు సహకారం అందించండి అని బంధువులు సమాచారం ఇవ్వడంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ మరియు ఇతర వాట్సాప్ గ్రూప్ లలో పోస్ట్ చేయగా దాతలు సత్వరమే స్పందించి విరాళాల రూపంలో దాదాపుగా 7200/ వరకు అందించగా ట్రస్టు ద్వారా మరికొంత కల్పి షైన్ కు మెరుగైన వైద్యం కోసం 10 వేల రూపాయలు అందించడం జరిగిందని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, వోడ్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫిక్, పాత్రికేయ మిత్రులు కనుకుల అనంతరెడ్డి, సామల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో ముగ్గుల పోటీలు



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 9:** ఈరోజు ఐ డి ఓ సి షామీర్పేట్ మేడ్చల్ మల్కాజ్గిరి డిస్టిక్ నందు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని టీజీవోస్ ఎంఎం డిస్టిక్ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉద్యోగస్తులు అందరు కూడా పాల్గొని ఆనందంగా ఉత్సాహంగా తమ యొక్క ముగ్గులను వేయడం జరిగింది, ఈ ముగ్గుల పోటీలో బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి శ్రీమతి డాక్టర్ సాయి రాధా మనోహర్( జిల్లా కలెక్టర్ సతీమణి) కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి డిఆర్ఓ హరిప్రియ, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ జి వినోద్ కుమార్ డిఇఓ విజయకుమార్, బిసి వెల్ఫేర్ ఝాన్సీ, లా ఆఫీసర్ చంద్రావతి కార్యక్రమాన్ని ప్రారంభించి ముగ్గుల పోటీలలో బహుమతులు ప్రకటించడం జరిగింది . ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పిడి సాంబశివరావు





బహుమతులు ప్రధానం చేయడం జరిగింది, మరియు టీజీవోస్ జనరల్ సెక్రెటరీ కురుమూర్తి జాయింట్ సెక్రెటరీ ఆనంద్ మరియు తదితరులు పాల్గొని ముగ్గుల పోటీని విజయవంతం చేశారు.

# అగ్రి యూనివర్సిటీలో పరీక్షా పత్రాల లీక్

## ఇది రేవంత్ మార్క్ ప్రభుత్వ వైఫల్యం హరీష్ రావు

హైదరాబాద్ ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన పరీక్షా పత్రాల లీక్ ఘటన, పరీక్షల నిర్వహణలో ప్రభుత్వ చేతగానితనాన్ని, అసమర్థతను, అవినీతిని బట్టబయలు చేస్తోందని మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు.

మొన్నటి పీజీ వైద్య విద్య పరీక్షల్లో బయటపడిన మెడికల్ స్కాం ఇంకా మరువకముందే, ఇప్పుడు అగ్రికల్చర్ బీఎస్సీ పరీక్షల్లో ప్రశ్నాపత్రాలను వాట్సాప్ ద్వారా ముందుగానే లీక్ చేసి, ఏఐ పెన్లతో రాసిన మోడరన్ స్కాం రాష్ట్రాన్నిగ్భ్రాంతికి గురి చేస్తోంది. ఇంత బహిరంగంగా, అక్రమంగా పరీక్షలు జరుగుతుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుంటే, ఈ ప్రభుత్వం ఎందుకు మొద్దు నిద్రలో మునిగి ఉందని నిలదీసారు. మార్పు తెస్తామంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, రెండేళ్ల వ్యవధిలోనే స్కాంలకు చిరునామాగా మారడం దురదృష్టకరం. చివరకు విద్యా సంస్థలు సైతం అవినీతికి కే ద్రంగా మారడం రాష్ట్ర ప్రభుత్వ దిగజారుడు తనానికి, రేవంతు రెడ్డి విలువల్లేని తనానికి నిదర్శనం. రేవంత్ రెడ్డి "కాదేదీ స్కాంకు అనర్హం" అని చెప్పడమే కాకుండా, చేసి చూపిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వడం చేతకాదు, పరీక్షలను సక్రమంగా నిర్వహించడం చేతకాదు..ఇది రేవంత్ మార్క్ ప్రభుత్వ వైఫల్యం. పరీక్షల నిర్వహణలో అక్రమాలకు పాల్పడిన అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# శాటిలైట్ సాయంతో...

## సంక్రాంతికి ట్రాఫిక్ క్లియర్....

నల్గొండ, జనవరి 9, తెలుగు రాష్ట్రాల్లో అత్యంత రద్దీగా ఉండే రహదారుల్లో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి ప్రధానమైంది. ముఖ్యంగా సంక్రాంతి , దసరా వంటి పండుగ సమయాల్లో ఈ రోడ్డుపై వాహనాల రద్దీ ఏ స్థాయిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కిలోమీటర్ల మేర బారులు తీరే వాహనాలు, టోల్ ప్లాజాల వద్ద గంటల తరబడి వేచి చూడటం ప్రయాణికులకు ఒక నరకంలా మారుతోంది. అయితే, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అడుగులు వేస్తోంది. తాజాగా యాదాద్రి జిల్లాలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద శాటిలైట్ ఆధారిత టోల్ వసూలు విధానాన్ని ప్రయోగాత్మకంగా పరీక్షించారు. గురువారం
సాయంత్రం పంతంగి టోల్ ప్లాజాలో మొత్తం 16 టోల్ బూత్‌లు ఉండగా విజయవాడవైపు వెళ్లే మార్గంలో 8 బూత్‌లను ఈ పరీక్ష కోసం కేటాయించారు. దాదాపు అరగంటపాటు సాగిన ఈ ట్రయల్ రన్‌లో శాటిలైట్ సాంకేతికత పనితీరును అధికారులు నిశితంగా పరిశీలించారు. ఈ నూతన విధానంలో వాహనం టోల్ ప్లాజా వద్ద ఆగాల్సిన అవసరం ఉండదు. శాటిలైట్, హై- స్పీడ్ కెమెరాల సాయంతో వాహనం, నంబర్‌ను గుర్తించి, సెన్సార్ల ద్వారా ఆటోమేటిక్‌గా టోల్ ఫీజు కట్ చేస్తారు. ఈ ప్రక్రియ ఎంత వేగంగా జరుగుతుందంటే, కేవలం 3 సెకన్లలోనే ఫాస్టాగ్ స్కాన్ పూర్తవుతుంది. దీని వల్ల నిమిషానికి 20 వాహనాలు ఎటువంటి ఆటంకం లేకుండా ప్లాజాను దాటి వెళ్లే అవకాశం ఉంటుంది.

ట్రయల్ రన్‌లో ఎదురైన సవాళ్లు
ఏదైనా కొత్త సాంకేతికతను ప్రవేశ పెట్టినప్పుడు ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు సహజం. పంతంగి వద్ద నిర్వహించిన పరీక్షల్లో కూడా కొన్ని సాంకేతిక లోపాలు వెలుగులోకి వచ్చాయి. కొన్ని వాహనాలు ప్లాజా దాటుతున్నప్పుడు సెన్సార్లు సరిగా స్పందించకపోవడం, టోల్ వసూలు కాకపోవడం వంటి అంశాలను గుర్తించారు. ఈ లోపాలను సరిదిద్దే పనిలో ప్రస్తుతం ఔఊంఎ, టోల్‌ప్లాజా సాంకేతిక నిపుణులు నిగ్నమయ్యారు. రాబోయే సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకొని, ఒక వేళ వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగితే, అదనంగా రెండు బూత్‌లను కూడా అందుబాటులోకి తెచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. అక్కడ హ్యాండ్ గన్ ద్వారా
ఫాస్టగన్‌లను స్కాన్ చేసి ట్రాఫిక్ వేగంగా క్లియర్ చేసేందుకు ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఫాస్టాగ్ విధానం వల్ల పాత నగదు చెల్లింపుల కంటే సమయం ఆదా అవుతున్నప్పటికీ, వాహనాలు గేట్ల వద్ద ఆగాల్సిన వస్తోంది. కానీ శాటిలైట్ ఆధారిత విధానం వల్ల కలిగే ప్రయోజనాలు చాలా ఉన్నాయి.
జీరో నిరీక్షణ సమయం: వాహనాలు వేగాన్ని తగ్గించకుండా టోల్ చెల్లింపు పూర్తి చేయవచ్చు. ఇంధన ఆదా: ట్రాఫిక్ జామ్‌లలో ఇంజిన్ ఆన్ చేసి ఉంచడం వల్ల వృథా అయ్యే ఇంధనం ఆదా అవుతుంది. పర్యావరణ హితం: వాహనాల కాలుష్యం తగ్గుతుంది.పారదర్శకత: శాటిలైట్ ట్రాకింగ్ వల్ల టోల్ వసూళ్లలో అక్రమాలకు తావుండదు.
హైదరాబాద్- విజయవాడ హైవేపై ప్రస్తుతం పంతంగి వద్ద మాత్రమే ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. ఇది విజయవంతం అయితే దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన టోల్ ప్లాజాల్లో దీనిని విస్తరించనున్నారు.

# 11 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

హైదరాబాద్ జనవరి 9, తెలంగాణను ప్రపంచ ఐటీ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ), ఇమేజ్ 2.0 వంటి నూతన విధానాలను అమలు చేస్తోంది. 2025-26 నాటికి రూ.3.60 లక్షల కోట్ల ఐటీ ఎగుమతులు, 11 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించి, హైదరాబాద్‌ను జీసీసీ హబ్‌గా మార్చనున్నారు. యానిమేషన్, గేమింగ్ రంగాల కోసం ఇమేజ్ 2.0 విధానాన్ని తెస్తూ.. సృజనాత్మక రంగంలో యువతకు ఉపాధి పెంచనున్నారుతెలంగాణను ప్రపంచ ఐటీ రంగంలో అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త వ్యూహాలతో ముందుకు సాగుతోంది. ముఖ్యంగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) పాలసీ, ఇమేజ్ 2.0 విధానాలను ప్రవేశపెట్టడం ద్వారా భారీగా పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2025-26 ఆర్థిక సంవత్సరం నాటికి ఐటీ ఎగుమతులను రూ.3.60 లక్షల కోట్లకు చేర్చడమే కాకుండా.. దాదాపు 11 లక్షల మందికి ఉపాధి కల్పించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొననున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రపంచ స్థాయి కంపెనీల సీఈఓలతో సమావేశమై హైదరాబాద్‌ను ప్రధాన ఐటీ హబ్‌గా ప్రదర్శించనున్నారు. కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్ వంటి రంగాల్లో పనిచేసే గ్లోబల్ కంపెనీలను రాష్ట్రానికి తీసుకురావడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం.వినోద, సాంకేతిక రంగాల కలయికతో 'ఇమేజ్ 2.0' పాలసీని ప్రభుత్వం రూపొందిస్తోంది. ఇది కేవలం సాఫ్ట్‌వేర్ రంగమే కాకుండా యానిమేషన్, గేమింగ్, విజువల్ ఎఫెక్ట్స్ (ఎఈచీ) విభాగాల్లో తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మారుస్తుంది. దీనివల్ల కళాత్మక నైపుణ్యం ఉన్న యువతకు హై-స్కిల్ ఉద్యోగాలు లభిస్తాయి. మెటావర్స్, డిజిటల్ కంటెంట్ తయారీలో మరిన్ని స్టార్టప్‌లు వచ్చేలా రాయితీలు కల్పించనున్నారు. కొత్త విధానాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం పరిశ్రమల నుంచి నేరుగా నిపుణులను కన్సల్టెంట్లుగా నియమించుకోవాలని నిర్ణయించింది.
ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్న నైపుణ్య లోటును భర్తీ చేసేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. అంతర్జాతీయ సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరపడానికి.. పెట్టుబడి ప్రతిపాదనలను వేగంగా ఆమోదించడానికి ఈ నిపుణుల బృందం పని చేస్తుంది. ఈ చర్యల ద్వారా తెలంగాణ కేవలం సేవల రంగంలోనే కాకుండా.. పరిశోధన మరియు అభివృద్ధి ) విభాగాల్లోనూ అగ్రగామిగా నిలవనుంది. మిషన్ 2047 లక్ష్యంలో భాగంగా రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతోపాటు.. అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి ఈ సరికొత్త ఐటీ పాలసీలు కీలకం కానున్నాయి.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ పరిశీలించిన మంత్రి నాదేండ్ల

విజయనగరం జిల్లా బొండపల్లి మండలం రాచ కిండానీ గ్రామంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ రైతులతో మమేకమై ధాన్యం కొనుగోలు, తూకం, చెల్లింపులపై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ వైస్ ఛైర్మన్, ఎండీ ఎస్.ఢిల్లీరావు, కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

## తిరుమలలో కారు ప్రమాదం

తిరుమల ఎస్వి గెస్ట్ హౌస్ ఎదురుగా వేగంగా వచ్చిన కారు డివైడర్ ని ఢీకొంది. కారులో ముందు సైడ్ బెలూన్లు ఓపెన్ అవడంతో ముందు ప్రయాణికులు క్షేమం గా బయటపడ్డారు. ఒక్కసారిగా కారు హేండిల్ స్ట్రక్ అవడంతో కంట్రోల్ అవ్వక వేగంగా వచ్చి డివైడర్ను ఢీకొంది. కారులో మధ్యలో కూర్చుని ప్రయాణిస్తున్న ప్రయాణికుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన భక్తుని తిరుమల అశ్విని ఆసుపత్రికి తరలించారు.

## రాజేంద్రనగర్ లో రవాణా శాఖ అధికారుల దాడులు

రంగారెడ్డి రాజేంద్రనగర్ ఆరంఘర్ చౌరస్తా వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై రవాణా శాఖ అధికారుల కొరడా ఝుళిపించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేట్ ట్రావెల్స్ ప్రయాణికుల నుండి అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నయన్న ఆరోపణలు రావడంతో ఆర్టీయే రంగంలోకి దిగారు. హైదరాబాద్ నుంచి కేరళ, బెంగళూరు, తమిళనాడు, పాండిచ్చేరిలతో పాటు ఏపీకి వెళ్తున్న బస్సులను తనిఖీలు చేసారు. నిబంధనలకు పాతర వేస్తున్న ఐదు బస్సులపై కేసులు నమోదు చేసారు. శుక్రవారం మధ్యాహ్నం వరకు అధికారుల సోదాలు కొనసాగాయి.

# పీవీ పేరిట జిల్లా...

కరీంనగర్, జనవరి 9, తెలంగాణలో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలతో కొత్త జిల్లాల డిమాండ్లు ఊపందుకున్నాయి. గతంలో జరిగిన విభజన అశాస్త్రీయమని మంత్రి అనడంతో.. హుజూరాబాద్‌ను జిల్లాగా ప్రకటించాలని స్థానికులు ఉద్యమిస్తున్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జన్మస్థలమైన ఈ ప్రాంతాన్ని ఆయన పేరు మీదనే 'పీవీ నరసింహారావు జిల్లా'గా ఏర్పాటు చేయాలని కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. పరిపాలన ప్రజలకు దగ్గరవ్వాలంటే హుజూరాబాద్ జిల్లా కేంద్రం కావడం అవసరమని నాయకులు స్పష్టం చేశారు. మంత్రి హామీ మేరకు ప్రభుత్వం త్వరలోనే ఈ దిశగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని, భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం చేపట్టిన జిల్లాల విభజన అశాస్త్రీయంగా జరిగిందని.. దానిని పునర్వ్యవస్థీకరిస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటన ఇప్పుడు కొత్త చర్చకు దారితీసింది. ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్ ప్రాంత ప్రజలు తమ ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమ బాట పట్టారు. రాష్ట్రంలోని మండలాల నుంచి జిల్లాల వరకు విభజన ప్రక్రియ ప్రజల సౌలభ్యం కంటే రాజకీయ ప్రయోజనాల కోసమే జరిగిందని మంత్రి విమర్శించారు.ఒకే నియోజకవర్గంలోని మండలాలు వేర్వేరు జిల్లాల
పరిధిలోకి వెళ్లడం వల్ల పరిపాలన పరంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. దీనిపై అధికారుల నుంచి సమగ్ర నివేదిక తెప్పించి.. అసెంబ్లీలో చర్చించిన తర్వాతే మార్పులు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే ఏ ప్రాతిపదికన జిల్లాలను మారుస్తారో అనే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.మంత్రి వ్యాఖ్యల నేపథ్యంలో.. హుజూరాబాద్ పట్టణాన్ని కేంద్రంగా చేసుకుని కొత్త జిల్లాను ఏర్పాటు చేయాలని స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మాజీ ప్రధాని, దివంగత నేత పీవీ నరసింహారావు ఈ గడ్డ బిడ్డ కావడంతో.. ఆయన గౌరవార్థం ఈ జిల్లాకు 'పీవీ నరసింహారావు జిల్లా' అని పేరు పెట్టాలని
వారు కోరుతున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం నుంచి అంబేద్కర్ కూడలి వరకు సాగిన ఈ ర్యాలీలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. సైదాపూర్ క్రాసింగ్ వద్ద ఉన్న పీవీ విగ్రహానికి పూలమాలలు వేసి తమ నిరసనను విన్నవించారు.హుజూరాబాద్ నియోజకవర్గం చుట్టుపక్కల ఉన్న మండలాలకు ఇది కీలకమైన వాణిజ్య కేంద్రంగా ఉంది. జిల్లా కేంద్రమైన కరీంనగర్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే అన్ని ప్రభుత్వ సేవలు అందేలా జిల్లా హోదా కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. తెలంగాణలో ప్రస్తుతం 33 జిల్లాలు ఉన్నాయి. ప్రజల డిమాండ్ మేరకు కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వం భౌగోళిక సరిహద్దులు, జనాభా ప్రాతిపదికన పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.హుజూరాబాద్ వంటి ప్రాంతాల్లో జిల్లా కార్యాలయాల ఏర్పాటుకు అవసరమైన భూమి, భవనాల సౌకర్యాలను ప్రభుత్వం సమీక్షించాల్సి ఉంటుంది. కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం వంటి మౌలిక సదుపాయాల కోసం భారీగా నిధులు అవసరమవుతాయి. మంత్రి పొంగులేటి చెప్పినట్లుగా కేబినెట్‌లో చర్చించి.. అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం హుజూరాబాద్ ప్రజలు చేస్తున్న డిమాండ్ ప్రభుత్వం దృష్టికి వెళ్ళింది. రాబోయే పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో ఈ విజ్ఞప్తిని ప్రభుత్వం ఎలా పరిగణనలోకి తీసుకుంటుందో వేచి చూద్దాం.

# మహిళల సేఫ్టీలో

## తెలంగాణ ఫోర్త్ ప్లే స్

హైదరాబాద్ జనవరి 9, దేశంలోనే మహిళలకు బెస్ట్ సిటీగా బెంగళూరు రికార్డు సృష్టించింది. టాప్ సిటీస్ ఫర్ ఉమెన్ ఇన్ ఇండియా 2025 నివేదిక ప్రకారం.. మహిళా సాధికారత, ఉద్యోగ అవకాశాల్లో బెంగళూరు దేశంలోనే నంబర్ 1 నగరంగా నిలిచింది. భద్రతలో మొదటి స్థానంలో చెన్నై ఉండగా.. హైదరాబాద్ నాలుగో స్థానంలో నిలిచింది. మొత్తం మీద దక్షిణ, పశ్చిమ భారతదేశ నగరాలు మహిళలకు అత్యంత సురక్షితమైన, వృద్ధిని ఇచ్చే ప్రాంతాలుగా తమ ఆధిపత్యాన్ని చాటుకున్నాయి.తమిళనాడు రాజధాని చెన్నైకి చెందిన అవతార్ గ్రూప్ అనే ప్రముఖ వర్క్‌ప్లేస్ ఇంక్లూజన్ సంస్థ 2025 ఏడాదికి గానూ దేశంలోని వివిధ నగరాలపై.. పలు అంశాలపై అధ్యయనం
నిర్వహించింది. ఈ తాజా అధ్యయనంలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2025లో భారతదేశంలో మహిళలు నివసించడానికి, పనిచేయడానికి అత్యంత అనుకూలమైన నగరంగా కర్ణాటక రాజధాని బెంగళూరు అగ్రస్థానంలో నిలిచింది. ఈ రిపోర్ట్‌లో మొత్తం దేశంలోని 125 నగరాలను విశ్లేషించి.. సిటీ ఇంక్లూజన్ స్కోర్ (సీఐఎస్) ఆధారంగా ఆయా నగరాలకు అవతార్ గ్రూప్ ర్యాంకులను కేటాయించారు.మొత్తం స్కోరులో 53.29 పాయింట్లతో మొదటి స్థానంలో బెంగళూరు నిలిచింది. ఆ తర్వాత 49.86 పాయింట్లతో చెన్నై రెండో స్థానంలో నిలిచింది. ఇక టాప్ -5లో ఉన్న పుణె (46.27).. హైదరాబాద్ (46.04).. ముంబై (44.49) వరుసగా నిలిచాయి. ప్రధానంగా రెండు అంశాల మీద ఆధారపడి ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. ఒకటి సామాజిక భద్రత, జీవన ప్రమాణాలను కొలిచే సోషల్ ఇంక్లూజన్ స్కోర్.. రెండోది ఉద్యోగ అవకాశాలు, పని వాతావరణాన్ని కొలిచే ఇండస్ట్రియల్ ఇంక్లూజన్ స్కోర్.మహిళల భద్రత, ప్రభుత్వ సేవలు, విద్య, ఆరోగ్య సదుపాయాల విషయంలో చెన్నై నగరం దేశంలోనే అగ్రస్థానాన్ని దక్కించుకుంది. అయితే.. బలమైన కార్పొరేట్ వ్యవస్థ, స్టార్టప్‌లు, విస్తృతమైన ఉద్యోగ అవకాశాల కారణంగా బెంగళూరు పారిశ్రామిక విభాగంలో అగ్రస్థానంలో నిలిచి ఓవరాల్‌గా నంబర్ 1 నగరంగా మారింది. హైదరాబాద్, పుణె నగరాలు అటు సామాజిక భద్రతలోనూ.. ఇటు ఉద్యోగ అవకాశాలలోనూ సరైన సమతుల్యతను కలిగి ఉన్నాయని ఈ నివేదిక వెల్లడించింది.
ఈ నివేదికలోని మరో ఆసక్తికరమైన అంశం ఏంటంటే.. టాప్ 10 నగరాల జాబితాలో దక్షిణ భారతదేశం నుంచి.. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, తిరువనంతపురం, కోయంబత్తూర్ అనే 5 నగరాలు చోటు దక్కించుకున్నాయి. ఇది దక్షిణ భారత్‌లో మహిళలకు ఉన్న సురక్షితమైన, వృద్ధిదాయకమైన వాతావరణాన్ని ప్రతిబింబిస్తోంది. ఉత్తర భారతదేశం నుంచి.. గురుగ్రామ్ ఒక్కటే 6వ స్థానంలో నిలిచి టాప్ 10 నగరాల జాబితాలో చేరింది.

# పురపోరుకు అంతా రెడీ

హైదరాబాద్ జనవరి 9, రాష్ట్రంలోమున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. సంక్రాంతి పండుగకు మూడు రోజులు ముందుగానే ప్రకటించే అవకాశం ఉంది. నేడు రాజకీయ పార్టీలతో తెలంగాణ ఎన్నికల అధికారి భేటీ కానున్నారక. స్థానిక సంస్థల ఏర్పాట్లపై ఎస్ఈసీ చర్చించనుంది. రాష్ట్రంలో 117 మున్సిపాలిటీలకు ఈనెల 20లోగా నోటిఫికేషన్ వెలువడే అవకాశముందని తెలిసింది. తెలొంగాణలోని 117 మునిసిపాలిటీలు, 6 మునిసిపల్ కార్పొరేషన్లలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా తయారీని షెడ్యూల్ ప్రకారం సిద్ధంచేస్తోంది. ఈనెల 12న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మునిసిపాలిటీలు, కార్పొరేషన్‌ల పరిధిలో వార్డుల వారీగా తుది ఓటరు జాబితాను విడుదల చేయనున్నారు.మున్సిపాలిటీల్లో ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని, కార్యదర్శి మంద్ మకరంద్ అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల కమిషనర్లతో బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచేయాలని కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎప్పుడైనా మున్సిపాలిటీకి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశముంది. ఇటీవల పంచాయతీ ఎన్నికలను మూడు దఫాలుగా సజావుగా నిర్వహించిన నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికలను కూడా మూడు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారుఈనెల 12న అన్ని మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో ఓటర్ల తుది జాబితాను ప్రచురించాలని, 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రచురణ.. ఆ వెంటనే 'టీ-పోల్' సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారులు సూచించారు.. 16న ఫొటోలతో కూడిన ఓటర్ల తుది జాబితాను పోలింగ్ కేంద్రాల వారీగా ప్రచురించాలని మున్సిపల్ అధికారులకు ఇప్పటికే ఆదేశాలు అందాయి. సంక్రాంతి పండగ ముగిసిన తర్వాత నోటిఫికేషన్ విడుదల చేసి ఫిబ్రవరి నెలాఖరుకు ఎన్నికలను పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తుంది. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నేడు జరిగే ప్రజాప్రతినిధుల సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశముంది.

## పెద్ద అంబర్ పేటలో రోడ్డు ప్రమాదం

## సినిమా షూటింగ్ కు వెళ్తున్న బస్సు బోల్తా

రంగారెడ్డి బిగ్ పిక్చర్స్ కు చెందిన బస్సు విశాఖపట్నం నుండి బయలుదేరి మణికొండకు వెళుతుండగా పెద్ద అంబర్పేట ఫ్లైఓవర్ స్టార్టింగ్ లో డివైడర్ను ఢీకొని బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ బీరం విజయ భాస్కర్ రెడ్డి, ఎలక్ట్రిషన్ పుట్టా బీసన్న మాత్రమే బస్సులో ఉన్నారు. డ్రైవర్ విజయ్ కి ఎడమ చేతికి స్వల్ప గాయం అయింది.

## హైదరాబాద్కు చేరుకున్న నిఖిత మృతదేహం

హైదరాబాద్ అమెరికాలో ఉన్నత చదువుల కోసం వెళ్లి, రూమ్మేట్ చేతిలో దారుణ హత్యకు గురైన హైదరాబాద్ యువతి నిఖిత మృతదేహం శుక్రవారం నగరానికి చేరుకుంది. నిఖితను హత్య చేసిన మాజీ ప్రియుడు అర్జున్ శర్మ, హత్య చేసి ఇండియాకు తిరిగొచ్చినట్లు సమాచారం. డిసెంబర్ 31న అపార్ట్మెంట్కి వెళ్లి, అదే రోజు నిఖితను కత్తితో పొడిచి చంపినట్లు అనుమానిస్తున్నారు. అప్పుగా ఇచ్చిన డబ్బులు తిరిగి అడిగినందుకే నిఖితను హత్య చేసినట్లు తెలుస్తోంది.

# డీలర్ దగ్గరే వాహనాల రిజిస్ట్రేషన్

హైదరాబాద్ జనవరి 9, తెలంగాణ రాష్ట్రంలో రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. కొత్తగా వ్యక్తిగత వాహనాలను కొనుగోలు చేసే సామాన్యులకు ఊరటనిచ్చేలా ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ కోసం వాహనదారులు ప్రాంతీయ రవాణా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేదు. వాహనం కొనుగోలు చేసిన షోరూమ్‌లోనే అంటే డీలర్ వద్దనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసేలా నూతన సంస్కరణలను అమల్లోకి తెచ్చారు. కొంతకాలంగా ఆర్టీఏ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ అంటేనే అవినీతికి నిలయమనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా వ్యక్తిగత వాహనాల శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు
వెళ్లినప్పుడు, అక్కడ ఉండే మధ్యవర్తులు లేదా అధికారులకు ముడుపులు ఇస్తేనే పనులు జరుగుతున్నాయన్న ఫిర్యాదులు పెరిగాయి. . ఈ పరిస్థితిని గమనించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గతేడాది డిసెంబర్ 19న రవాణా శాఖాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా, డీలర్ల వద్దనే నేరుగా రిజిస్ట్రేషన్ చేసే విధానాన్ని తీసుకురావాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రవాణాశాఖ కమిషన్ ఇలంబర్తి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నూతన విధానాన్ని సంబంధించి అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను కేవలం 15 రోజుల్లోగా సిద్ధం
చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఈ సేవలను వేగవంతం చేసేందుకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తున్నారు. వాస్తవానికి కేంద్ర రోడ్డు రవాణా, రహదారి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో వాహన్, సారథి పోర్టల్ ద్వారా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఈ విధానం ఇప్పటికే అమలవుతోంది. అయితే తెలంగాణలో ఈ పోర్టల్‌లు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావడానికి మరో ఆరు నెలల సమయం పట్టే అవకాశం ఉండటంతో, ప్రజలకు తక్షణ సౌకర్యం కోసం ప్రభుత్వం ఈ తాత్కాలిక సాఫ్ట్‌వేర్ ఏర్పాటు చేస్తోంది.

ఇప్పటి వరకు ఉన్న నిబంధనల ప్రకారం, ఎవరైనా కొత్త వాహనాన్ని కొనుగోలు చేస్తే డీలర్ వద్ద కేవలం తాత్కాలిక రిజిస్ట్రేషన్ మాత్రమే జరిగేది. శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం తప్పనిసరిగా వాహనాన్ని ఆర్టీఏ కార్యాలయానికి తీసుకెళ్లాల్సి వచ్చేది. కానీ కొత్త నిబంధనల ప్రకారం, అధీకృత డీలర్ వద్దనే శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

వాహనదారులు డీలర్ వద్ద సమర్పించాల్సిన పత్రాలు

వాహన్ ఇన్వాయిస్

ఫారం-21( విక్రయ ధ్రువీకరణ పత్రం)

ఫారం-22(రోడ్డు అనుకూలత ధ్రువీకరణ)

బీమా

కొనుగోలుదారుల చిరునామా ధ్రువీకరణ పత్రం

సదరు వ్యక్తి పేరు మీద మరో వాహనం లేదని తెలిపే డిక్లరేషన్

కొనుగోలుదారుల ఫొటో, సంతకం స్కాన్ కాపీ

వాహనం ఇంజిన్, ఛాసిస్ నంబర్లు ఫొటోలు

రవాణా శాఖ నిర్దేశించే ఇతర అవసరమైన పత్రాలు

ఈ పత్రాలన్నింటినీ డీలర్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఆ తర్వాత రిజిస్టరింగ్ అథారిటీ లేదా అదనపు రిజిస్టరింగ్ అథారిటీ ఆ పత్రాలను నిశితంగా పరిశీలిస్తారు. అన్ని నిబంధనల ప్రకారం ఉంటే దరఖాస్తును ఆమోదిస్తారు. లేని పక్షంలో తిరస్కరించే అధికారం ఉంటుంది. దరఖాస్తు ఆమోదం పొందిన తర్వాత, వాహనదారులకు రిజిస్ట్రేషన్ పత్రం కోసం ఎదురు చూడాల్సిన పని లేదు. నమోదు ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఆర్సీ కార్డు నేరుగా స్పీడ్ పోస్టు ద్వారా కొనుగోలుదారుల చిరునామాకు పంపిస్తారు.

దీని వల్ల వాహనదారులకు సమయం ఆదా అవుతుంది. కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమ తప్పుతుంది.

ఈ సడలింపుల వల్ల ఎటువంటి అక్రమాలు జరగకుండా ప్రభుత్వం కఠిన నిబంధనలను కూడా పెట్టింది. డీలర్ల వద్ద ఉన్న వాహనాల నిల్వలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను అధికారులు ఎప్పుడైనా తనిఖీ చేయవచ్చు. వెహికల్ ఇన్‌స్పెక్టర్, ఆర్టీవో, డీటీసీ, జేటీసీ, రవాణా కమిషనర్ కూడా అధీకృత డీలర్ల వద్ద తనిఖీలు చేయవచ్చు. తద్వారా నిబంధనలు ఉల్లంఘించే డీలర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# కవితను టార్గెట్ చేసిన కేటీఆర్ టీమ్

హైదరాబాద్, జనవరి 9, శాసనమండలిలో మొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భావోద్వేగంతో మాట్లాడింది కదా.. తమ కుటుంబ దైవం లక్ష్మీనరసింహస్వామి, తన ఇద్దరు కొడుకుల పై ఒట్టు వేసి.. తనది ఆస్తికోసం పోరాటం కాదని.. ఆత్మగౌరవం కోసం పోరాటమని చెప్పింది కదా.. పదేళ్లలో ఏం పీకి కట్టలు కట్టిన మని జాతీయస్థాయికి పోయినమని.. తన తండ్రి పరిపాలనను ఉద్దేశించి విమర్శించింది కదా.. ఇక ఎప్పుడైతే కవిత ఆ మాటలు మాట్లాడిందో.. అప్పటినుంచి కేటీఆర్ కాంపౌండ్ లో పనిచేసే వ్యక్తులు రెచ్చిపోవడం మొదలుపెట్టారు.సోషల్ మీడియాలో కవితను ఉద్దేశించి పిచ్చిపిచ్చిగా వ్యాఖ్యలు చేస్తున్నారు. అసలు ఆమె ఉంటే ఎంత.. చస్తే ఎంత అన్నట్టుగా పోస్టులు పెడుతున్నారు. వాస్తవానికి ఇటీవల కాలంలో కవిత మీద కాంగ్రెస్ పార్టీ కంటే, కాషాయం పార్టీ కంటే గులాబీ పార్టీ అనుకూల సోషల్ మీడియానే యుద్ధం చేస్తోంది. కవిత వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా పోస్టులు పెడుతోంది. ఇక కిరాయి యూట్యూబ్ ఛానల్స్ అయితే పిచ్చిపిచ్చిగా వార్తలను ప్రసారం చేస్తున్నాయి. కెసిఆర్ లాంటి మహానుభావుడి కడుపులో కవిత అనవసరంగా పుట్టిందని.. ఇప్పుడు తండ్రికి తలంపులు తెచ్చే దుర్మార్గానికి శ్రీకారం చుట్టిందని ఆరోపిస్తున్నారు. చెత్త అని, చెదలు అని, కేసుల మాఫీ కోసం కాంగ్రెస్ పార్టీ, బిజెపి నాయకులతో చేయి కలిపిందని ఆరోపిస్తున్నారు.త్వరలో కవిత కాంగ్రెస్ పార్టీలో చేరబోతుందని.. ఇప్పటికే రేవంత్ రెడ్డి తో మంతనాలు జరిపిందని.. అందువల్లే భారత రాష్ట్ర సమితి మీద తీవ్రస్థాయిలో ఆరోపణలు చేస్తోందని.. కొంతమంది నాయకులు ఆరోపిస్తున్నారు. ఇక మిగతా నాయకులైతే కవితను దారుణంగా తిడుతున్నారు. సోషల్ మీడియాలో.. ప్రధాన మీడియాలో కవితను ప్రశ్నిస్తూ గులాబీ పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారంటే వారు ఏ స్థాయిలో అసహనంతో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. వాస్తవానికి కవిత లేవనెత్తుతున్నది తనకు జరిగిన అన్యాయం పైన.. తనది ఆస్తుల కోసం పోరాటం కాదని చెబుతూనే ఉంది. అలాంటప్పుడు కేటీఆర్ అనుకూల వ్యక్తులు ఆమెను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం ఏంటి. కవిత సంధించిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత అయితే కేసీఆర్ లేకుంటే కేటీఆర్ మీద ఉంటుంది. మధ్యలో ఈ కిరాయి యూట్యూబర్లకు ఏం అవసరం. ఈరోజు బిస్కెట్లు పడేస్తున్నారు కాబట్టి కుక్కల మాదిరిగా తోకలు ఊపుతారు. ఆ తదుపరి ఏం చేస్తారని కవిత వర్గం నాయకులు ప్రశ్నిస్తున్నారు.కవిత కూడా తన సోషల్ మీడియాను బలోపేతం చేసింది. ట్విట్టర్లో కవితక్క అప్డేట్స్ పేరుతో ఒక ఎకౌంటు ఓపెన్ అయింది. అందులో ప్రధానంగా సంతోష్ రావు చేసిన అక్రమాలు.. హరీష్ రావు చేసిన దుర్మార్గాలు ప్రస్తావిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి అధికారంలో 10 సంవత్సరాలలో తెలంగాణలో ఏం జరిగింది.. ఏ పథకంలో ఎంత నొక్కారు.. అనే విషయాలను కవితక్క అప్డేట్స్ అనే అకౌంట్ ద్వారా బయటపెడుతున్నారు. దీంతో గులాబీ పార్టీకి. ఆ పార్టీ అనుకూల కిరాయి సోషల్ మీడియాకు బలమైన సమాధానం చెబుతున్నారు. త్వరలో కవిత రాజకీయ పార్టీ పెడుతుంది కాబట్టి.. అది కూడా లాంచనమే కాబట్టి.. కవితక్క వర్సెస్ గులాబీ పార్టీ అన్నట్టుగా పొలిటికల్ వ్యవహారం సాగుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## మారేడుపల్లి జూనియర్ కళాశాల వద్ద ఆందోళన



సికింద్రాబాద్ మారేడుపల్లి జూనియర్ కళాశాల వద్ద విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుకుంటున్న వర్షిణి కళాశాల ఆలస్యంగా వచ్చినందుకు ఉపాధ్యాయురాలు మధుర అసభ్యంగా మాట్లాడడంతో మనస్థాపానికి గురయింది. అప్పటికే ఆరోగ్యం సరిగా లేకపోవడంతో వర్షిని ఇంటికి వెళ్లి ఇంట్లో కుప్పకూలడంతో ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. అప్పటికే బ్రెయిన్ డేట్ అయినట్లు వైద్యులు ధృవీకరించారు. దాంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. తమ కూతురుని ఉపాధ్యాయురాలు అసభ్యంగా తిట్టడంతో మనస్థాపాన్ని గురై చనిపోయిందని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు.

## ఘనంగా మైనంపల్లి 60వ జన్మదిన వేడుకలు

మల్కాజ్ గిరి కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు 60వ జన్మదిన వేడుకలు ఆనంద్బాగ్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకుడు సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మైనంపల్లి హనుమంతరావు గారి సతీమణి మైనంపల్లి వాణి హాజరయ్యారు. కార్యక్రమానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఫ్రీ టోల్ లేదు

హైదరాబాద్ సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై టోల్ మినహాయింపు ఉండదని కేంద్రం స్పష్టం చేసింది. పండుగ రోజుల్లో ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో జనవరి 9 నుంచి 18 వరకు టోల్ ఫ్రీగా ప్రకటించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీడీపీ ఎంపీ సానా సతీశ్ బాబు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరారు. అయితే ఈ హైవేపై ఉచిత టోఉ కు అనుమతి ఇవ్వలేమని కేంద్రం తెలియజేసినట్లు సమాచారం.

## మిర్యాలగూడ ఈదులగూడలో ప్రమాదం: డీసీఎం వ్యాన్ సిమెంట్ ట్యాంకర్‌తో ఢీకొని ముగ్గురు మరణం



నల్గొండ మిర్యాలగూడ మండలం ఈదులగూడ చౌరస్తా దగ్గర గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంతో ముగ్గురు కూలీలు మరణించారు. హైదరాబాద్ నుంచి గుంటూరుకు టైల్స్‌తో వెళ్తున్న డీసీఎం వ్యాన్ సిమెంట్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో టైల్స్ కూలీలపై పడి ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.మరో ముగ్గురు ఆస్పత్రిలో ప్రమాదంతో తీవ్ర గాయాలతో మరో ముగ్గురు కూలీలను మిర్యాలగూడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల పేర్లు ఇంకా తెలియలేదు. వన్ టౌన్ పోలీసులు స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. డీసీఎం డ్రైవర్ వేగంగా వెళ్తూ ప్రమాదానికి కారణమయ్యాడని అనుమానం

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 14 కోట్ల గంజాయి పట్టివేత



హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు శుక్రవారం ఉదయం దాదాపు 14 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఖతర్ నుంచి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద ఈ గంజాయిని గుర్తించారు. దీని విలువ సుమారు రూ.14 కోట్లు ఉంటుందని అంచనా. పట్టుబడిన ఇద్దరు ప్రయాణికులను అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇటీవల కాలంలో విదేశాల నుంచి హైడ్రోఫోనిక్ గంజాయి అక్రమ రవాణా పెరగడంతో, డీఆర్ఐ అధికారులు నిఘా పెంచారు.

# నకిలీ విలేఖరుల హల్చల్



రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీలో గురువారం సాయంత్రం నకిలీ విలేఖరులు హల్చల్ చేశారు. మీడియా పేరుతో ఐదు మంది ఓ గ్యాస్ రీఫిలింగ్ దుకాణంలోకి చొరబడి వీడియోలు తీశారు. సదరు వ్యాపారి తస్లీమ్ ను బెదిరించి రూ.లక్ష డిమాండ్ చేశారు. అందుకు ఆమె అంత ఇచ్చుకోలేనని ప్రాధేయపడటంతో రూ.10 వేలకు బేరం కుదిరింది. ఆ డబ్బులు తీసుకువచ్చేందుకు వెళ్లిన ఆమె అనుమానంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు. విచారణలో భాగంగా హైదరాబాద్ కు చెందిన శ్రీనివాసరావు, వాణి, స్వప్న, కీర్తి, నాగమల్లేష్ గా గుర్తించారు. ఒకరి నుండి శుభోదయం, మరొకరి నుండి జీకే టీవీ పేరుతో ఉన్న ప్రైవేట్ ఐడి కార్డులు లభించాయి. వ్యాపారిని బెదిరించినందుకు, నకిలీ గుర్తింపు కార్డులుగా అనుమానించి కేసు నమోదు చేసీ, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై గోపాలకృష్ణ వివరించారు. వీరి నుండి సెల్ ఫోన్లు, కారును స్వాధీనం చేసుకున్నారు.

# రైల్వే స్టేషన్‌లో వ్యక్తి మృతి

జమ్మికుంట రైల్వే స్టేషన్‌లో మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌కు చెందిన వడ్లూరి కుమార్ (36) అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. రెండు నెలల క్రితం జమ్మికుంటకు వచ్చి కూలి పని చేసుకుంటూ రైల్వే స్టేషన్ వద్ద నిద్రించేవాడు. అనారోగ్యం కారణంగానే మరణించి ఉండవచ్చని భావిస్తున్నారు. మృతుని భార్య స్వప్న, ఇద్దరు కొడుకులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు.

## హోంగార్డుల సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ అండ



మహబూబ్ నగర్ హోంగార్డుల సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. శుక్రవారం హోంగార్డ్ అధికారుల సంక్షేమ నిధుల నుండి ఎం.డి. రఫియుద్దీన్ భార్యకు జరిగిన వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.10,000/-, బి.కంకి రెడ్డి కుమారునికి జరిగిన వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.10,000/- .వైద్య రీయింబర్స్మెంట్ చెక్కులను జిల్లా ఎస్పీ డి. జానకి లబ్ధిదారులకు అందజేశారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే హోంగార్డు అధికారుల సంక్షేమం పోలీసు శాఖకు అత్యంత ముఖ్యమని, అవసర సమయంలో వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఆర్ఐ లు నగేశ్, కృష్ణయ్య, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

# మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించిన మంత్రి పొన్నం



హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఏర్పాటు చేసిన ఆర్వీఎం హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ప్రారంభించారు.

హెల్త్ క్యాంప్ లో హెల్త్ చెకప్ కోసం వచ్చిన వారితో మాట్లాడి వారికి ఎలాంటి వైద్య పరీక్షలు అయిన చేస్తామని అవసరమైన చికిత్స హైదరాబాద్ లో చేయిస్తామని హామీ ఇచ్చారు.

తరువాత డాక్టర్ల తో మాట్లాడుతూ హెల్త్ చెకప్ తర్వాత వారికి అవసరమైన మందులు అందించాలని సూచించారు. కంటి చూపుకు సంబంధించి అద్దాలు అవసరమైన వారికి తనే స్వయంగా కంటి అద్దాలు ఇప్పిస్తానని తెలియజేసారు.

తరువాత జూనియర్ కళాశాల విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకోని విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని బాగా చదువుకొని లక్ష్యాన్ని సాధించాలని సూచించారు.

# జిల్లా కేంద్రంలో కేటిఆర్ దిష్టిబొమ్మ దహనం



పెద్దపల్లి ఏఐసీసీ నాయకుడు, పార్లమెం ట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ డిమాండ్ చేశారు. కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసనగా యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కేటీఆర్ దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ మాట్లా డుతూ ఫామ్‌హౌజ్‌ల్లో తిరిగే కేటీఆర్‌కు రాహుల్ గాంధీ ప్రతిభ గురించి ఏం తెలుసని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు పోయే కాలం వచ్చిందని, అందుకే మతి తప్పి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఇటీవల ఎన్నికల్లో ఓడించినా కూడా కేటీఆర్‌కు బుద్ధి రాలేదని, ఒక జాతీయ పార్టీ అధినేతను, ఒక ముఖ్యమంత్రిని నోటికి వచ్చినట్లుగా మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. మట్టి మాఫియా,ఇసుక మాఫియా వంటి దందాలు వారి హయాంలోనే జరిగాయ ని, నేరెళ్ల ఘటనలో దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఘనత కేటీఆర్‌దని ఆయన ఆరోపించారు. కేటీఆర్ వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని,లేకుంటే రానున్న కాలంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రోడ్ల మీద తిరగనివ్వమని బొంకూరి అవినాష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండలాధ్యక్షుడు రాజు, పట్టణ అధ్యక్షులు శ్రావణ్, కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు శివరామకృష్ణ, ఓదెల మండల అధ్యక్షుడు రాహుల్, మహేష్,రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మగ్దూమ్ మోహియుద్దీన్ ప్రెస్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 09 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** ఆందోల్ నియోజకవర్గం కేంద్రమైన జోగిపేట పట్టణంలో ఉర్దూ కవి, కమ్యూనిస్టు యోధుడు అందోలు గడ్డపై పుట్టిన, మగ్దూమ్ మోహియుద్దీన్, పేరున కొంతమంది జర్నలిస్టులు కార్యాలయాన్ని ప్రారంభించుకున్నారుసంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టులు, గ్రామీణ ప్రాంత విలేకరులు కలిసి మగ్దూమ్ మోహియుద్దీన్,పేరున ప్రెస్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నారు ఈఅసోసియేషన్ కార్యాలయాన్ని శు క్రవారం పూజా,కార్యక్రమాలు నిర్వహించి, మగ్దూమ్ మోహియుద్దీన్,చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన, అనంతరం కార్యాలయం ప్రారంభించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్, సిపిఎం,పార్టీల నాయకులు, గ్రామ ప్రముఖులతోపాటు,పలు జర్నలిస్టు యూనియన్ల నాయకులు పాల్గొన్నారు....

# వ్యక్తిపై దాడి కేసులో నిందితుడు పై ఎస్సీ/ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు, అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు.

## వివరాలు వెల్లడించిన వేములవాడ ఏ ఎస్ పి రిత్విక్ సాయి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శుక్రవారం రోజున వేములవాడ ఏఎస్పి మాట్లాడుతూ బోయినపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గండి శ్రీధర్ తండ్రి పోచయ్య అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన సావన్ పెల్లి శశి ప్రీతం తండ్రి వెంకటేష్ పై తేదీ: 07/01/2026 రోజున బోయినపల్లి మండలం దేశాయిపల్లి శివారులో కత్తితో దాడి చేయగా బాధితుడికి రక్త గాయాలు కావడం జరిగింది. శశి ప్రీతం తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బోయినపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా గండి శ్రీధర్ ను నర్సింగాపూర్ గ్రామ శివారులో ఉన్నాడన్న నమ్మకమైన సమాచారం మేరకు పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని నిందితుడి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన కత్తి, మోటార్ సైకిల్ను స్వాధీనం చేసుకొని శుక్రవారం రోజున రిమాండ్ కు తరలించినట్లు వేములవాడ ఐఏఎస్పి రిత్విక్ సాయి తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.

# జిల్లాలో 14075 ఎకరాల ఆయిల్ పామ్ తోట

## అయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పరిశీలించిన హరీష్ రావు



సిద్దిపేట నంగునూర్ మండలం నర్మేట ఆయిల్ పామ్ ప్యాక్టరీని మాజీ మంత్రి హరీష్ రావు శు క్రవారం సందర్శించారు.

హరీష్ రావు మాట్లాడుతూ సిద్దిపేట నియోజక వర్గం పూర్తి స్థాయిలో నూనె ఉత్పత్తిని ప్రారంభించింది. మాజీ సీఎం కేసీఆర్ కలలు నేడు నిజమైన సందర్బంగా చాలా ఆనందంగా ఉంది.. రైతులకు కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలు చేసింది. కరోనా వచ్చిన కూడా కేసీఆర్ రైతు బంధు ఆపలేదు. రైతులకు నీళ్ల బాధ లేకుండా చేసిండు కేసీఆరని అన్నారు.

కేసీఆర్ హయాంలో ఎరువుల కొరత లేదు.. వ్యవసాయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో వ్యవస్థ అస్తవ్యస్తమైంది. కాంగ్రెస్ పాలనలో కరెంట్ 12 గంటలకు మించి రావడం లేదు.. కాంగ్రెస్ యూరియా కోసం యాప్ లు పెట్టి రైతులను ఇబ్బందులు పెడుతుంది.. రేవంత్ రెడ్డి రెండు పంటలకు రైతు బంధు ఎగొట్టాడు. వానకాలం పంట 600 కోట్ల బోనస్ పెండింగ్ పెట్టింది. రెండేళ్లలో ఒక్క గజం కాళేశ్వరం కాలువ తవ్వలేదు, 5 కోట్లు ఖర్చు చేస్తే కాలువల ద్వారా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వవచ్చని అన్నారు.

కావాలని రేవంత్ రెడ్డి రైతుల పై కక్షగట్టి పనిచేస్తున్నాడు. రెండు ఎండ్లలో పంటల బీమా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హస్తం గుర్తు కాస్త మొండి హస్తం అయింది. కొంతమంది కాంగ్రెస్ నేతలు ఆయిల్ పామ్ మేమే చేసినము అని మొండి వాదన చేస్తున్నారు. 25 మార్చి 2021 లో ఆయిల్ పామ్ ప్యాక్టరీ పెట్టడానికి క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. జూన్ 5, 2021లో అశ్వారావు పేట నుండి ఆయిల్ పామ్ మొక్కను తెచ్చి ఇక్కడ నాటము. నేడు జిల్లాలో 14075 ఎకరాల ఆయిల్ పామ్ తోట కొనసాగుతుంది.. నర్మేటలో 65ఎకరాల్లో 300 కోట్లతో 13ఏప్రిల్ 2022లో ఫ్యాక్టరీ శంకుస్థాపన చేశాం. ఇప్పటి వరకు 3500 గేలలను క్రషింగ్ చేస్తున్నాం. సిద్దిపేట కు గోదావరి జలాలు 40 ఏండ్ల కల. సిద్దిపేట జిల్లాలో 8 వేల ఎకరాల నుండి 80 వేల ఎకరాల్లో వరి సాగు విస్తీర్ణం కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే పెరిగింది. త్వరలోనే రిఫైనరీ ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నని అన్నారు. రేవంత్ రెడ్డి దేవుడి మీద ఒట్టు పెట్టీ సగం మందికి కూడా రుణమాఫీ చేయలేదు. సిద్దిపేట నియోజక వర్గంలో 22వేల మందికి రుణమాఫీ కాలేదు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నాడు. రేవంత్ రెడ్డి ఫ్యాక్టరీ ప్రారంభించడానికి వస్తే బాగుండు.. సిద్దిపేట నియోజకవర్గంలో 22 వేల మంది రైతులకు రుణ మాఫీ కావాలని అడుగుతా. 22 వేల మంది రుణ మాఫీ కానీ రైతులతో ఇక్కడ కి వస్తాము. రుణమాఫీ చేసే దాక రైతు లతో ఇక్కడే కూర్చుంటా. కెసిఆర్ కట్టిన వాటిని రేవంత్ రెడ్డి కత్తె రిస్తున్నాడు.. ఉన్న పనులు అపుతున్నాడు. వేలమంది పోలీసులను పెట్టుకొని అశోక్ నగర్ లో రేవంత్ రెడ్డి సినిమా టాకీస్ ప్రారంభానికి పోతున్నాడు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ సెంట్రల్ లైబ్రరీకి పోయి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. నిన్న దిల్సుఖ్ నగర్ విద్యార్థులు రోడ్ పైకి వచ్చి ధర్నా చేస్తున్నారు.. అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీకి పోయి ఇచ్చిన హామీ గురించి చెప్పు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీకి పోవాలని అన్నారు.

# పెండింగ్ జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలి – అదనపు కలెక్టర్ వేణు



పెద్దపల్లి జిల్లాలో సమ్మక్క సారలమ్మ జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శు క్రవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రామగుండం గోదావరి నది వద్ద, అంతర్గాం గోలివాడ , సుల్తానాబాద్ లోని నీరుకుల్ల వద్ద నిర్వహించే సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ మన జిల్లాలో గోదావరిఖని, గోలివాడ, నీరుకుల్ల ప్రాంతాలలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు 5 లక్షల పైగా భక్తులు రానున్న నేపద్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, జాతర నిర్వహణ కు సంబంధించి జాతర కమిటీకు సంపూర్ణ సహకారం అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జనవరి 28 నుంచి జనవరి 31 వరకు నిర్వహించే సమక్క సారలమ్మ జాతరలో ఎలాంటి ఇబ్బందు లు కల్గకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని , అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకునే ఈ జాతరను విజయ వంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని అన్నారు. జాతర సందర్భంగా పారిశుద్యంనిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, అవసర మైన మేర అదనపు పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జాతర నిర్వహించు ప్రదేశంలో తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించాలని, శుభ్ర పర్చడానికి వ్యక్తులను నియమించాలని, ప్రతి రోజు చెత్తను శుభ్రపర్చు ట, స్నానాలు ఆచరించడానికి షవర్స్, స్త్రీలు దుస్తులు మార్చుకోవడానికి గదులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ దీపాలంకరణ సాయంత్రం నుండి ఉదయం వరకు నిరంతరాయంగా సాగేటట్లుగా చూడాలని అన్నారు. విద్యుత్ అంతరాయం కల్గకుండా జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని, గోదావరి నదీ ప్రాంతంలో సేఫ్టి ఫెన్సింగ్ ఏర్పాటు పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జాతర జరుగు 4 రోజులు వైద్య సిబ్బంది,108 వాహనం, మందులు అందుబాటులో ఉంచాలని, ఫైర్ ఇంజన్ 24 గంటల పాటు షిఫ్ట డ్యూటిలలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. జాతర జరుగు ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ ఇబ్బంది కల్గకుండా చూడాలని,అవసరమైన చోట సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పుణ్య స్నానాలు చేసే ప్రాఅంతంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ శాఖల సిబ్బందికి భోజన ఏర్పాటు, జాతర ప్రారంభానికి వి.ఐ.పి.ల ఆహ్వానం, పబ్లిక్ అడ్రెస్ సిస్టం ఏర్పాటు, నిర్వహణ వంటి పనులు నిర్వహించాలని, గోదావరిఖని ఆర్టిసి డిపో మేనేజరు జాతర జరుగు ప్రాంతాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు భక్తులకు ఇబ్బందు లు ఏర్పడకుండా నడపాలని, జాతర పరిసరాల ప్రాంతాలలో ని అనుమతి లేని మద్యం దుకాణాలు మూసివేయాలని, పోలీసు భద్రత ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జాతర నిర్వహణ అంశంలో ప్రతి ఒక్క శాఖ తమకు కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారుఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ , కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు కుమార స్వామి, జిల్లా అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, సింగరేణి, ఎన్టిపిసి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గండికోట ఉత్సవాలకు హెలికాప్టర్ ప్రయాణం



బద్వేలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గండికోట ఉత్సవాలు?2026 సందర్భంగా పర్యాటకులకు మరింత ఆహ్లాదకరమైన అనుభూతిని అందించేందుకు గండికోట ప్రాంతంలో తొలిసారిగా హెలికాప్టర్ రైడ్ ప్రారంభించారు.సూర్య ఇరిగేషన్ విహంగ అడ్వెంచర్స్ వారి ఆధ్వర్యంలో ఈ హెలికాప్టర్ రైడ్‌ను నేడు కడప ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ నుంచి ప్రారంభించారు.హెలికాప్టర్ ప్రయాణం ద్వారా కడప నగరం మరియు కడప జిల్లా సహజ సౌందర్యాలు అద్భుతంగా దర్శనమిస్తున్నాయని, పర్యాటకులు అలాగే కడప జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఒక మరిచిపోలేని అనుభూతిని పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు.ఈ హెలికాప్టర్ రైడ్‌కు 5 నుంచి 6 నిమిషాల ప్రయాణానికి రూ.5,000 చార్జీగా నిర్ణయించారు.

# వన దేవతల ఘన కీర్తి ప్రపంచానికి చాటి చెప్పాలి.

**ప్రపంచ చరిత్రలో ప్రత్యేక మైలు రాయిగా మేడారం ఆలయం నిలుస్తుంది.**
**గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, గొట్టు గోత్రాలు ఆచారాలు ప్రతిబింబించేలా ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ ఆదివాసులు మూల పురుషులుగా ఉన్నారు.**
**మేడారం అభివృద్ధి పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ**
**మంత్రి దనసరి అనసూయ సీతక్క.**





**ప్రజాబలం ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 09 :** వన దేవతల ఘన కీర్తి ప్రపంచానికి చాటి చెప్పాలని,గిరిజన సంస్క ృతి సంప్రదాయాలు, గొట్టు గోత్రాలు ఆచారాలు ప్రతిబింబించేలా ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ జరుగుతున్నదని,ప్రపంచానికి ఆదివాసులు మూల పురుషులుగా ఉన్నారని, మేడారం అభివృద్ధి పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.శుక్రవారం ఎస్.ఎస్.తాడ్వాయి మండలం మేడారం హరిత టల్ లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, లతో కలిసి మీడియా ఆత్మీయ సమ్మేళన సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం 251 కోట్ల రూపాయల నిధులతో చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో మేడారం జాతర నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.మేడారం జాతర లో శాశ్వత ప్రతిపాదికన జరుగుతున్నా అభివృద్ధి పనులు, జాతర నిర్వహణ అంశాలు ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మీడియా ప్రతినిధులను కోరారు.భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా, ఇంటి ఇలావేల్పులుగా సమ్మక్క సారలమ్మ దేవతలు ప్రసిద్ధి చెందారని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘశుద్ధ పౌర్ణమి వెన్నెల వెలుగులలో గిరిజన సంస్క ృతి, సంప్రదాయాల డోలు వాయిద్యాల నడుమ జిల్లా అధికారుల గౌరవ వందనంతో గిరిజన నృత్యాల తో వన దేవతలు గద్దెల పైకి రావడం తో భక్త జనం భక్తి పారవశ్యం తో పులకరిస్తారని పేర్కొన్నారు.ఈ మహాద్భుత ఘట్టం ఆవిష్క ృతం కోసం కోట్లాది మంది భక్తులు ఎదురు చూస్తున్నారని తెలిపారు.గద్దెల పునరుద్ధరన ముఖ్యమంత్రి చేతుల మీదుగా 19వ తేదీ ఉదయం 7 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని ,18వ తేదీ సాయంత్రం ముఖ్యమంత్రి మేడారం చేరుకుంటారని, గద్దెల పునరుద్ధన ప్రారంభ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఆలయ పునరుద్ధన విషయం లో గిరిజన పెద్దలతో, పూజారులతో, ఆదివాసి సంఘాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామని , అందరి సమ్మతి, సంతకాలతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు.జాతర లో మహిళా సంఘాల సభ్యులకు ప్రాధాన్యత ఇస్తూ వారికి బొంగు చికెన్, ఇప్ప పువ్వు లడ్డు ప్రత్యేక దుకాణాలు పెట్టించడం జరిగిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జాతర నిర్వహించడం జరుగుతుందని, జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.జాతర లో ప్రస్తుతం 5 వేల మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని , జాతర సమయం లో 30వేల మంది సిబ్బంది,జాతర అనంతరం 5 వేల మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు.జాతర ప్రాంతాన్ని 8 జోన్స్ గా, 42 సెక్టార్లుగా విభజించి ప్రతి జోన్ లో 8 మంది అధికారులు ఉంటారని అన్నారు.తదనంతరం జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్ మాట్లాడుతూ మేడారం జాతర సమయంలో భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమగ్ర ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తాడ్వాయి – మేడారం ,పసర – మేడారం రహదారుల వెంట ప్రతి 2 కిలోమీటర్లకు ఒక చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాతర నిర్వహణ కోసం సుమారు 20 మంది ఐపీఎస్ అధికారుల సేవలను వినియోగించుకుంటామని, భక్తులకు సేవలు అందించడానికి స్థానిక యువత సిద్ధంగా ఉన్నారని, వాహనాల పార్కింగ్ లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అన్నారు.జాతర పరిసరాలను 450 సీసీ టీవీ, 20 ప్రత్యేక డ్రోన్స్ నిఘా తో పర్యవేక్షణ చేస్తున్నామని, ప్రత్యేకంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్ ద్వారా గద్దెల ప్రాంగణం లో భక్తుల రద్దీని పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్ కోసం 20కి పైగా డ్రోన్‌లను ఉపయోగిస్తూ, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని వివరించారు.అధునాతన సాంకేతికతను వినియోగిస్తూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హీట్ మ్యాప్ టెక్నాలజీ ద్వారా అధిక జనసాంద్రత ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీంతో జన సమూహ నియంత్రణ మరింత సమర్థవంతంగా సాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, వరంగల్ ములుగు మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## కొంశేట్పల్లి సర్పంచ్ ను, సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ,తుమ్మల సురేష్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 9 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం కొంశ ట్ పల్లి సర్పంచ్ మహమ్మద్ రఫీ ఉద్దీన్, ను ఘనంగా పూలమాలవేసి శాలువాతో సన్మానించిన మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ యాదవ్ ధర్పల్లి మండల సర్పంచ్, లలో సీనియర్ నాయకులు సాధించిన సర్పంచ్ మహమ్మద్ రఫీ దిన్, ను ఘనంగా సన్మానించారు వారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి అని తెలిపారు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు గ్రామానికి అధికముగా వచ్చే విధంగా చూస్తానని మన ప్రియతమ నాయకులు వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ సభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆశీర్వదిస్తే మా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని సర్పంచ్ మహమ్మద్ రఫీ దిన్, తెలిపారు గ్రామానికి రెండుసార్లు సేవ చేసే అవకాశం కల్పించినందుకు గ్రామ ప్రజలను గ్రామాన్ని కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి దిశగా నడిపించాలని మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ కుమార్ ,ధరమ్ సింగ్ మాజీ సర్పంచ్ మిత్రులతో కలిసి శాలువాతోసన్మానం చేశారు

## మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యంజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా జనవరి 09 :** మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి అంజయ్య,శ్రీనిధి రీజినల్ మేనేజర్ వెంకటరమణ లతో కలిసి శ్రీనిధి రుణాలు,బ్యాంకు లింకేజ్ ల మంజూరు,రికవరీల పై జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు,సహాయ ప్రాజెక్టు మేనేజర్లు,సెర్ప్ ఆధ్వర్యంలోని శ్రీనిధి సిబ్బంది,సామాజిక సమన్వయకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అన్ని రంగాలలో రాణించేందుకు తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను శ్రీనిధి రుణాల లక్ష్యం 42 కోట్ల రూపాయలకు గాను 46 శాతంతో 19 కోట్ల 47 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, రికవరీలో భాగంగా 49 శాతం రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో రికవరీ పరంగా 25వ స్థానంలో కొనసాగడం జరుగుతుందని, జిల్లాలో తక్కువ రికవరీ ఉన్న మండలాల ప్రతినిధులు రికవరీ శాతాన్ని పెంపొందించేలా కృషి చేయాలని తెలిపారు.బ్యాంకు లింకేజీ విషయంలో 422 కోట్ల రూపాయలకు గాను 311 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ చేయడం జరిగిందని,ఓవర్ డ్యూ 0.68 శాతంగా నమోదు అయిందని,ఈ క్రమంలో సమగ్రమైన ప్రణాళిక రూపొందించుకుని తక్కువ ప్రగతి సాధించిన మండలాలు వృద్ధి సాధించేలా కృషి చేయాలని తెలిపారు.బ్యాంకుల వద్ద నుంచి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. మండలాల వారిగా కమ్యూనిటీ కో- ఆర్డినేటర్ల పని తీరు పరిశీలించి,విధుల పట్ల నిర్లక్ష్యం వహించే కమ్యూనిటీ కో- ఆర్డినేటర్ల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లాలోని నస్పూర్ లో గల సి.సి.కార్నర్ లో రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ప్రారంభించడం జరుగుతుందని, ఇందులో మొదటి బ్యాచ్ లో ప్లంబింగ్, శానిటేషన్ పై నెల రోజుల పాటు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 18-45 సంవత్సరాల మధ్య వయసు గల గ్రామీణ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో డిమాండ్ ఎక్కువగా ఉన్న పనులకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలిజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా జనవరి 09 :** ప్రతి ఒక్కరూ శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా అన్ని రంగాలలో ఆత్మస్థైర్యంతో రాణించవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం సి ఎం కప్ క్రీడలు 2025లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో డి.సి.పి.ఎ.భాస్కర్, ఎ.సి.పి.ప్రకాష్,జిల్లా యువజన క్రీడా సేవల శాఖ అధికారి హనుమంత రెడ్డి,ఇతర అధికారులు,క్రీడాకారులతో కలిసి టార్చ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ క్రీడల సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సి ఎం కప్ 2025 2వ ఎడిషన్ క్రీడా పోటీలను జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని, చేసే ప్రతి పనిలో ఏకాగ్రత పెరుగుతుందని, అన్ని రంగాలలో రాణించవచ్చని తెలిపారు.రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి విద్యా సంస్థలు కొంత సమయం ఆటలు, క్రీడలకు కేటాయించాలని తెలిపారు. సి ఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీ,మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో పోటీలు నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి క్రీడా పోటీలలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో అలరిస్తున్న జాదూగర్ సికందర్ మ్యాజిక్ షో




**ఖమ్మం ప్రతినిధి జనవరి 09 (ప్రజాబలం)** అంతర్జాతీయ జాతీయంగా కీర్తి గడిస్తుమ్జెషియన్ జాదూగర్ సికందర్ మ్యాజిక్ షో నూతన సంవత్సరం ప్రారంభం నుండి ఖమ్మం ప్రజలకు అలరిస్తోంది ఖమ్మం భక్త రాందాస్ కళాక్షేత్రంలో హాస్యం వినోదం విజ్ఞానం ఉత్కంఠం తో రోజుకు రెండు ఆదివారం 3 షోలతో జాదూగర్ సికందర్ మేజిక్ మంత్ర ముగ్ధులు చేస్తుంది మొత్తం 72 అంశాలపై సాగే ప్రదర్శన అందరినీ కట్టిపడిస్తోంతోంది సమ్మోహనః ట్రిక్ తో పాటు ఒక క్ష్మ తల వేరు చేసి మళ్ళీ అతికించడం, మూసి ఉంచినా ఒక చిన్న పెట్టేనుండి అదృశ్యం మై ప్రేక్షకుల మధ్యలో ప్రత్యక్ష మవ్వడం వంటి ట్రిక్కులు సంభ్రమాచార్యులకు గురిచేస్తుంది. ఈనెల 18వ తేదీ వరకు జాదూగర్ సికందర్ మ్యాజిక్ షో ఖమ్మం ప్రజలకు అందుబాటులో ఉండనున్నది. ఈ మేరకు మ్యాజిక్ షో ఆర్గనైజర్ సయ్యద్ అబ్దుల్ కరీం ఒక ప్రకటనలో పేర్కొన్నారు

# ప్రజలతో - ప్రజలకోసం బి.ఆర్.ఎస్



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 9 జనవరి 2026**బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు తలపెట్టిన మీ సమస్య - మా బాధ్యత, ప్రజలతో - ప్రజలకోసం కార్యక్రమంలో భాగంగా కోహినూర్ కాలనీ, పటేల్స్ ఇంక్లేవ్ ప్రాంతాలు పర్యటించడం జరిగినది. అలిజాపూర్ రోడ్ లో ఉన్న తెలంగాణా సోషియల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ బాలుర హాస్టల్ సందర్శించి నప్పుడు గత సంవత్సరం భారీ వర్షాల కారణంగా హాస్టల్ యొక్క కాంపౌండ్ వాల్ కొంత మేర దెబ్బతిని హాస్టల్లో నివసిస్తున్న బాలుర భద్రతకు విఘాతము కలిగే ప్రమాదం ఉందనీ, అట్లాగే హాస్టల్ లో ఉన్న బిల్డింగ్స్ కి మరమ్మతులు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని, అందుకు ప్రభుత్వము తక్షణమే స్పందించి కూలిన గోడను కట్టించడం మరియు బిల్డింగ్స్ కి మరమ్మతులు చేపట్టాలని బి.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. పాదయాత్ర సందర్భముగా పలువురు రోజు వారి కూలీలను, చిరు వ్యాపారులను, తోపుడు బండి వాళ్లను పలకరించి నప్పుడు వారు తమకు రేషన్ కార్డులు లేవని, పలుమార్లు దరఖాస్తు చేసు కున్నప్పటికీ ప్రభుత్వ నుంచి స్పందన లేదని తెలియ వచ్చింది. ఇకపోతే ఆటో డ్రైవర్ల జీవన పరిస్థితులు చూస్తే వర్ణనాతీతంగా చాలీ చాలని ఆదాయంతో కుటుంబాన్ని పోషించడం, ఆటో ఫైనాన్స్ కి ఇ.ఎం.ఐ లు కట్టడం చాలా కష్టంగా మారిందని తెలియ వచ్చింది. దిగువ మరియు మధ్య తరగతి ప్రజానీకం తమ పిల్లలకు స్కూల్ ఫీజులు భారంగా మారడంతో చదువు చెప్పించ లేని దీన పరిస్థితుల్లో ఉన్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్కూల్ ఫీజులపై తగు చర్యలు చేపడత్తామని కల్లబొల్లి మాటలు చెప్పి మోసగించినారని వాపోయారు. ఇట్టి సందర్భముగా స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, రూపారెడ్డి, యాలాల కిరణ్, భానుచందర్, షేక్ ఆరిఫ్, సుమనళిని, జైరామ్, శ్యామలేట్ రేఖ, రఫీక్, ఆశ్ఫాక్ అలీ, బాలాజీ, సాగర్ తది తరులు పాల్గొన్నారు.

# మెంటెం రామారావు కు మాజీ ఎంపీ నామ పరామర్శ



**ఖమ్మం ప్రతినిధి జనవరి 9 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామం మాజీ సర్పంచ్ దిశా కమిటీ మాజీ సభ్యుడు మెంటెం రామారావు మాతృమూర్తి శకుంతల గురువారం సాయంత్రం మృతి చెందారు. ఇట్టి విషయం తెలిసిన బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు రామారావు ను ఫోన్ లో పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని వారి మాతృ మూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు

# రవాణా మాసోత్సవాలు లో పాల్గొన్న డిటిఓ జగదీష్

## ఆర్టిఏ బోర్డు గజ్జెల్లి వెంకన్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్వర్ణలత

## రవాణా మాస ఉత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ





**ఖమ్మం ప్రతినిధి జనవరి 09 (ప్రజాబలం)** ఖమ్మం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా మాసోత్సవాలు సందర్భంగా ఖమ్మం జిల్లా రవాణా శాఖ కార్యాలయం నుండి కొత్త మున్సిపాలిటీ వరకు పాదయాత్రగా వెళ్తూ వాహనదారులకు నినాదాలు ఇస్తూ ప్రజలకు హెల్మెట్ ధరించి, సీటు బెల్టు పెట్టుకోవాలని ,మైనర్లకి వాహనాలు ఇవ్వరాదని, అతివేగంగా వాహనాలు నడప రాదని ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆర్టిఏ ఏవో సుధాకర్ ,స్టాఫ్ సీనియర్ అసిస్టెంట్ రత్నరాజు, సీతారాములు , విజయలక్ష్మి , కానిస్టేబుల్ రమేష్ , సరిత , ప్రసన్న, నీచాలా ,ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు జిల్లా ఉపేందర్ కార్ డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ నాయకులు మస్తాన్, మధు ట్రాక్టర్స్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు రాందాస్, ఆటో యూనియన్ నాయకులు లక్ష్మణ్ ,ఉపేందర్, భాస్కర్ నాయకులు పాల్గొన్నారు

# జిల్లా ఆస్పత్రిలో అధునాతన ఆపరేషన్ థియేటర్






**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 9:**మల్కాజ్గిరి జిల్లా ఆసుపత్రిలో జన కళ్యాణ సమాఖ్య, జె కె ఎస్. మిత్సుబిషి ఎలివేటర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సి ఎస్ అర్ సహాయ సహకారములతో జిల్లా ఆసుపత్రికి అధునాతన సౌకర్యములతో ఆపరేషన్ థియేటరులో వైద్యసౌకర్యం కొరకు పరికరములు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మిత్సుబిషి నుంచి రీజినల్ హెడ్ ముహిదీన్ అబ్దుల్ ఖాదర్, అడ్వైజరీ మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్ మరియు సిబ్బంది, జిల్లా ఆసుపత్రి సూపరింటెండ్ డా. సునీత, జి జి హెచ్ సూపరింటెండ్ డా. రాధ, ఎ ఒ డా. సంగీత్, అర్ ఎం ఓ డా. శివకిరణ్ మరియు మెడికల్ సిబ్బంది, అదే విధముగా జన కళ్యాణ సమాఖ్య జె కె ఎస్ నుండి సి ఇ ఒ అయినటువంటి నిధిల్ వర్గీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా విద్యుత్తు శాఖ వాలీబాల్ జట్టు రాష్ట్ర స్థాయి పోటీలో మొదటి బహుమతి గెలుపొందారు



**ఖమ్మం ప్రతినిధి జనవరి 9 (ప్రజాబలం)** ఖమ్మం విద్యుత్ శాఖలోని ట్రాన్స్కో డిస్కాం వాలీబాల్ పోటీలలో ఖమ్మం జిల్లా జట్టు ప్రతిభా కనపరిచి మొదటి స్థానాన్ని గెలుపొందినది రెండవ స్థానాన్ని ఆదిలాబాద్ జిల్లా మూడో స్థానం మహబూబాబా మహబూబ్ నగర్ జిల్లాలు గెలుచుకున్నాయి స్కోరు 25- 14 , 25 -17 ఇలా గెలుచుకోవటం ఇది ఐదవ సారి కావటం విశేషం వీరిని ఖమ్మం జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాసచారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ మహేందర్ గ మరియు డిఏ టెక్నికల్.వి బాబురావు పలువురు అధికారులు క్రీడా సాంస్కృతిక శాఖ వీరికి అభినందనలు తెలియపరిచినారు ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు

# సక్రమంగా నీరందించక, అక్రమంగా డబ్బు వసూల్.



Bharatha Rashtra Samithi
Manikonda Municipality, Gandipet Mandal, R.R. District

thousands of rupees to the consumers with retrospective effect in the name of providing CAN. No doubt there is a necessity to regularize the billing system but it is not fair to collect the bills with retrospective effect. Because,

i) There might be tenants during the retrospective period and today they may not be there in the premises

ii) There is no scientific proof whether water was supplied or not against the bills raised

If the water was supplied why only the consumer to be penalized with hefty bills without taking action against the concerned who are responsible for not generating the bills.







**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 9 జనవరి 2026**భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు శుక్రవారం రోజున ఖైరతాబాద్ లో గల రాష్ట్ర జలమండలి ఐఏఎస్ అధికారీ అశోక్ రెడ్డినీ మర్యాద పూర్వకముగా కలువడం జరిగిన దరిమిలా జలమండలి డివిజన్ 18 అధికారుల వ్యవహార శైలిని, వారు ప్రజలకు నీటి బిల్లుల రూపేణా తలపెట్టిన మహా అన్యాయాన్ని పునరాలించించ వలసిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలియ పరుస్తూ వినతి పత్రం సమర్పించడం జరిగినది. 2019 వరకు మణికొండ, పుప్పాలగూడ, నెక్నంపూర్ లు గ్రామ పంచాయతీలుగా ఉన్నప్పుడు గ్రామం పేరున ఏక మొత్తముగా నీటి వినియోగ రుసుము కట్టేవారు. మున్సిపాలిటీగా పరిణితి చెందిన తత్ పర్యంతం జనాభా భారీగా పెరిగినను నీటి సరఫరా మాత్రం పెరగలేదు, పై పెచ్చు నీటి సరఫరా అయినను కాకున్నను గడచిన ఐదు సంవత్సరములుగా నీటి బిల్లు ఇవ్వకుండా, వసూలు చేయకుండా పని చేయని వారిని శిక్షించకుండా అమాయక ప్రజలను ఇబ్బంది పెడుతూ బిల్లులు కట్టమని వత్తిడి చేయడం పద్ధతి కాదు. మున్సిపాలిటీ పెనాల్టీ తీసుకొనీ అక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇచ్చినను నీటి సరఫరాకు మూడు రెట్లు పెనాలిటీ వేయడం అనాగరిక చర్యగా, చట్ట రీత్యా ఇట్టి చర్య ఎంత వరకు సబబని, కాంప్లెక్ లను వదిలి పెట్టీ సాధారణ వినియోగదారుల వద్ద అభివృద్ధి అని, వాల్యూల పేర అధిక రుసుము వసూలు చేయడం పరిపాటి కాగా వాటర్ మీటర్ లు చెడిపోతే అసలు పట్టించుకొనే నాధుడే కరువైనారని స్థానికులు వాపోతున్నారు. ఇకపోతే కన్స్యూమర్ అకౌంట్ నంబర్ లేదనే నేపముతో ఇబ్బడి ముబ్బడిగా రుసుమును వసూలు చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. అంతే కాకుండ చట్టంతో పనిలేకుండా కనెక్షన్ ల పేరుతో పద్ధతి లేకుండా తమ ఇష్టానుసారం పైప్ లైన్ కనెక్షన్ ఇస్తూన్న వసూలు రాజాలపై విజిలెన్స్ ఎంక్వైరీ వేయాలని బి.ఆర్.ఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటు బుల్డోజర్ వ్యవహార శైలితో ప్రజలపై బారం మోపుతూన్న వారిపై చర్యలు తీసుకోవాలని, అక్రమాలన్నీ సక్రమం చేయాలని కోరుతూ, లేని ఎడల ప్రజల మద్దతుతో ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమం చేపట్ట గలమని జలమండలి అధికారులను హెచ్చరించడ మైనది. ఇట్టి సందర్భముగా స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, నవీన్ కుమార్, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, భానుచందర్, సుమనళిని, బిందు, రఫీక్, ఆశ్ఫాక్ అలీ తది తరులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్ లో జరిగిన రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంగటన్ రాష్ట్ర స్థాయి సమావేశం





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 09 :** గాంధీ భవన్ లో జరిగిన రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంగటన్ రాష్ట్ర స్థాయి సమావేశం లో పాల్గొని ప్రసంగించిన రాష్ట్ర ఆర్ జి పి ఆర్ ఎస్ అధ్యక్షులు రాచమల్లు సిద్దేశ్వర అధ్యక్షతన జరిగిన సమావేశానికి,మంచిర్యాల శాసన సభ్యులు ప్రేమ్ సాగర్ రావు ఆదేశానుసారం రాజీవ్ పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి హాజరు అయ్యి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడినారు.కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను వివరించారు.దీనికి నిరసనగా త్వరలో జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు చేపడతామని అన్నారు.తనతో పాటు ఈ కార్యక్రమం లో కాసిపేట సర్పంచ్ లక్కాకుల వనిత సృజన్ కుమార్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దండేపల్లి ఉప సర్పంచ్ సిరికొండ నవీన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు





**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి జనవరి 9** జమ్మికుంట పట్టణంలోని కేరళ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు చిన్నారులు హరిదాసుల వేషాలు గంగిరెద్దులు, భోగిమంటలు సంక్రాంతి సంబరాలు సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకర్షింపగా చేశాయి ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కే ఏస్ బెన్ని మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలను నేటి ఆధునిక సమాజంలో సాంస్క ృతి సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడం పిల్లలలో సృజనాత్మకతను పెంపొందించడం అభినందనీయమని పాఠశాల చైర్మన్ కేఎస్ బెన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలులు విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని పాఠశాల ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# పెన్షన్ హక్కును బిక్షగా మారుస్తున్న ప్రభుత్వాలు విశ్రాంత జీవితం విషాదంగా మార్చవద్దు

## రిటైర్ ఉద్యోగుల సమస్యలు రాష్ట్ర సంఘ నాయకులు సీతారామయ్య శరత్ బాబు ల ఆవేదన

**ఖమ్మం ప్రతినిధి జనవరి 09 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సమస్యలపై స్వర్ణ భారతి కళ్యాణ మండపంలో అధ్యక్షులు మేదరమెట్ల సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన









సదస్సులో రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వానికి వెన్నుముకలాగా ఉన్నా ఉద్యోగ పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఆవేదనను కలిగిస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో రెండున్నర లక్షల మంది రిటైర్డ్ ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘ ప్రాతినిధ్యాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ముఖ్యంగా 2024 మార్చి నుండి రిటైర్ అయిన వారికి ఆర్థిక ప్రయోజనాలు వెంటనే విడుదల చేయాలని లేనిచో ప్రత్యక్ష ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం కన్నా కొన్ని విషయాలలో ప్రజాస్వామ్యహితంగా ఉన్నదని కానీ ఆర్థిక సమస్యల పరిష్కారంలో అంతులేని జాప్యం జరుగుతున్నదని అనేక పర్యాయాలు ముఖ్యమంత్రితో మాట్లాడేమని వేచి చూసే ధోరణి ఇప్పటివరకు అవలంబించామని జేఏసీ త్వరలో కార్యాచరణ ప్రకటిస్తుందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల జీవితం విషాదంగా మారుస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానం సరికాదని ఇప్పటికే ఆర్థిక ప్రయోజనాలు అనగా చాలామంది చనిపోయారని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని కనీసం రాష్ట్ర హైకోర్టు ఆదేశాలను పాటించి రాజ్యాంగ ధర్మాన్ని కాపాడాలని కాలయాపర చేస్తే దాని పర్యవసానం మరొక విధంగా ఉంటుందని తెలిపారు టీఎన్జీవో అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు సబ్ ట్రెజరీ అధికారి మోదుగు వేలాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెస్లీ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు జిల్లా అధ్యక్షులు మైస నాగయ్య. డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ ఖమ్మం జిల్లా ట్రెజరీ అధికారి వై శ్రీనివాస్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ పాల్గొన్న ఈ సదస్సులో 1200 మంది పెన్షనర్లు పాల్గొన్న ఈ సదస్సులో సీనియర్ పెన్షనర్లను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నూతన డైరీ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లాలోని సత్తుపల్లి పెనుబల్లి కల్లూరు తల్లాడ వైరా మధిర ఎర్రిపాలెం నేలకొండపల్లి కూసుమంచి ఖమ్మం నగరంలోని నాలుగు శాఖలు పాల్గొన్నారు జిల్లా నాయకులు ఆర్ వెంకటనారాయణ ఎస్ పూర్ణచంద్రరావు పి సాంబశివరావు ఆర్ దుర్గా దేవి జనార్ధన్ లక్ష్మీపతిరావు కాజా మైనది జానయ్య కృష్ణారెడ్డి రఘుపతి రెడ్డి బి ఉపేందర్ రావ్ సి బాబురావు రామ్మోహన్ రావు వజ్ర శ్రీనివాస్ పాల్గొన్నారు

# చైనా మాంజ వాడితే కేసులు తప్పవులక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 09 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలోని పలు దుకాణాలను లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేశారు.శుక్రవారం లక్షెట్టిపేట మండలంతో పాటు గ్రామాల్లో చైనామంజా వాడిన,చైనా మంజాను ఎవరైనా విక్రయాలు జరిపిన పక్క కేసులు నమోదు చేయడం జరుగుతుందని దుకాణదారులకు ఎస్సై హెచ్చరించారు.చైనా మంజ వాడకంతో ఇప్పటికీ పలు ప్రాంతాల్లో చాలా ప్రమాదాలు జరిగి చాలామంది ప్రాణాలు కోల్పోయారని,ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వారికి చైనా మాంజా తగిలి ఈ ప్రమాదాలు జరిగాయన్నారు. ఇవే కాకుండా చైనా మాంజాతో గాలిలో ఎగిరే పక్షులు కూడా ప్రాణాలు కోల్పోయాయని, వాటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం చైనా మాంజాను నిషేధించడం జరిగిందన్నారు. ఎవరు కూడా చైనా మాంజాతో గాలిపటాలు ఎగరేసిన చైనా మంజను ఎవరైనా అమ్మినట్లు తెలిసిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై పేర్కొన్నారు.

# సకాలంలో ట్రెయిన్ అన్యూరిజం స్టెంటింగ్ చేసి రోగి ప్రాణాలను కాపాడిమలకపేట యశోదా హాస్పిటల్ వైద్యబృందం



**ఖమ్మం ప్రతినిధి జనవరి 09 (ప్రజాబలం)** ఖమ్మం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ మలకపేట యశోద హాస్పిటల్ కు చెందిన డాక్టర్ సూరిశెట్టి భరత్ కుమార్ ( కన్సల్టెంట్ న్యూరో ఫిజిషియన్డాక్టర్ డాక్టర్ హరి కిషోర్ కామేపల్లి ( కన్సల్టెంట్ న్యూరో మరియు ఇంటర్వెంషనల్ రేడియోలోజిస్ట్ ) శ్రీనివాస్ చీదురా ( అసోసియేటెడ్ వైస్ ప్రెసిడెంట్ ) పాల్గొని మాట్లాడారు ఖమ్మం ప్రాంతానికి చెందిన 46 సంవత్సరాల మహిళ 07/11/2025న తీవ్రమైన తలనొప్పి వాంతులు రెండు కళ్లలో మసక చూపు వంటి సమస్యలతో మలకపేట యశోద హాస్పిటల్ కి వచ్చారు వెంటనే యశోద హాస్పిటల్ బృందం స్పందించి ఆమెకు ఎం ఆర్ ఐ ట్రెయిన్ చేయగా ద్వైపాక్షిక సబ్ ఆరాక్నాయిడ్ హేమరేజ్ ఉన్నట్లు తేలింది అత్యంత ప్రమాదకరంగా ఉండటంతో వెంటనే యశోదా హాస్పిటల్ కు రిఫర్ చేశారు ఇక్కడ అత్యవసర పరీక్షలు నిర్వహించగా సిరిట్రల్ ఆంజియోగ్రామ్లో ఎడమ ఏ సి ఏ ఏ 1 సిగ్మెంట్లో చిన్న పరిమాణం విస్తృతమైన మెడ కలిగిన సాక్యులర్ అన్యూరిజం ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది అన్యూరిజం డోమ్ ఇంఫరమెడియల్లీ మరియు ఆంటీరియర్లీ వైపు ఉండగా సంబంధిత సెగ్మెంట్లో ఎక్టసినా (డైస్ప్లాసిస్ సూచన) కనిపించింది ఎడమ ఏ సి ఏ ఏ 1 మరియు ఏ 2 సెగ్మెంట్ లో మోడరేట్ వసూస్పాజం ఉన్నప్పటికీ డిస్టల్ పెర్ఫ్యూషన్ సక్రమంగా ఉంది రోగికి టైపు డైబెట్స్ మెల్లిటస్ హైపరటెన్షన్ వంటి సహ వ్యాధులు ఉండటంతో కేసు అత్యంత క్లిష్టంగా పరిగణించబడింది ఈ పరిస్థితి తక్షణ న్యూరో ఇంటర్వెన్షనల్ చికిత్స అవసరం అందుబాటులో ఉన్న అత్యాధునిక న్యూరో సర్జరీ సదుపాయాలతో అనుభవజ్ఞులైన వైద్య బృందం మరియు తక్షణ అత్యవసర సేవలు అందించి రోగి ప్రాణాలను కాపడగలిగామని అన్నారు .ఇటువంటి అత్యంత క్లిష్టమైన ట్రెయిన్ అన్యూరిజం కేసులను కూడా విజయవంతంగా చికిత్స చేయగలుగుతున్నామని తెలిపారు అత్యాధునిక అత్యవసర వైద్య సేవలు ఐసీయూ ఆధునిక న్యూరో ఇంటర్వెన్షనల్ మోలిక సదుపాయాలు న్యూరో ఇమేజింగ్ సాంకేతికత అనుభవజ్ఞులైన అత్యవసర శస్త్రచికిత్స వైద్య బృందాలు మరియు 24 గంటలు ఏడు రోజులు న్యూరో క్రిటికల్ కేర్ సేవలు యశోదా ఆసుపత్తుల అన్ని శాఖల్లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు అకస్మాత్తుగా వచ్చే తీవ్రమైన తలనొప్పిని చాలాసార్లు సాధారణ సమస్యగా భావిస్తాం కానీ కొన్ని సందర్భాల్లో అది తలనొప్పి, మెదడులో దాగి ఉన్న ప్రాణాపాయకరమైన సమస్యకు సంకేతంగా ఉంటుంది . అటువంటి అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఒకటి ట్రెయిన్ అన్యూరిజం మెదడులోని రక్తనాళం బలహీనమై టెలూన్లా ఉబ్బి ఎప్పుడైనా పగిలే ప్రమాదం ఉన్న స్థితి ట్రెయిన్ అన్యూరిజం పగిలినప్పుడు మెదడులో అకస్మాత్తుగా రక్తస్రావం జరుగుతుంది ఇది క్షణాల్లోనే (స్ట్రోక్, శాశ్వత నర సంబంధిత లోపాలు, కోమా లేదా మరణానికి దారితీయవచ్చు అలాంటి పరిస్థితుల్లో ఆలస్యం లేకుండా మెదడు స్కాన్లు చేయడం, ఖచ్చితమైన నిర్ధారణకు రావడం, వెంటనే సరైన శస్త్రచికిత్స చేయడం అత్యంత కీలకం . ఆమె కేసు పగిలిన భారీ ట్రెయిన్ అన్యూరిజం , మెదడులో అక్యూట్ రక్తస్రావం , అత్యవసర న్యూరో వాస్క్యులర్ పరిస్థితి . క్లిష్టతను దృష్టిలో ఉంచుకుని న్యూరో ఇంటర్వెన్షన్ బృందం అత్యవసర స్టెంటింగ్ చేయాలని నిర్ణయించింది . 09/11/2025న జనరల్ అనస్థీషియా ఇచ్చి పూర్తి జాగ్రత్తలతో లియో టీబీ బ్రేడెడ్ స్టెంట్ (3x25 మి.మీ) ను ప్రాక్సిమల్ ఏ 2 నుండి ఏ 1 సిగ్మెంట్ వరకు అమర్చారు . స్టెంట్ అమర్చిన వెంటనే థ్రోంబోసిస్ కనిపించడంతో ఇంట్రా – ఆర్టీరియల్ టిలోఫిటోన్ ఇచ్చి నియంత్రించారు . తరువాతి ఆంజియోగ్రామ్లలో రక్తప్రవాహం సక్రమంగా పునరుద్ధరించబడి అన్యూరిజం స్థాయి తగ్గింది . అత్యవసర సిరిబ్రల్ ఆంజియోగ్రామ్ బ్రైడెడ్ స్టెంట్ (లియో బేబీ 3x25 మీ.మీ) అమరిక , ఇంట్రా ఆర్టీరియెల్ టైరోఫిటన్ ద్వారా థ్రోంబోసిస్ నియంత్రణ , డ్యూయెల్ యాంటి ప్లేట్ లెట్ థెరపీ (యాస్పిరిన్ + టెకాగ్రిలోర్) , ఐ.సి.యు సబ్జెక్టివ్ కేర్, వెంటిలేటర్ సపోర్ట్, పి.ఆర్.బి.సి ట్రాన్స్ ఫ్యూజన్, యాంటీ పైలెప్టిక్స్ , స్టాటిన్స్ , డయాటెటిక్ వంటివి చికిత్సలో ప్రధానమైన అంశాలు అన్ని అన్నారు . ఇవి అత్యంత క్లిష్టమైన మరియు ప్రాణాపాయకరమైన ట్రెయిన్ అన్యూరిజం వంటి న్యూరో వాస్క్యులర్ అత్యవసర పరిస్థితులను కూడా సమర్థవంతంగా నిర్వహించేందుకు సహాయపడుతున్నాయని నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు , వ్యాధులకు కూడా చికిత్స అందుబాటులో ఉంటుందన్నారు

# DOCKET DOMAIN నూతన వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన టీఎన్జీవోస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు



**ఖమ్మం ప్రతినిధి జనవరి 09 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోగల కస్బా బజార్ రామాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన DOCKET DOMAIN నూతన వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు మొదటగా షర్ట్ ను కొనుగోలు చేసి నిర్వాహకులు మహేష్ నరేష్ ఆనంద్ భరత్ లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ షాప్ దినదిన అభివృద్ధి చెందుతూ నిర్వాహకులు వృద్ధిలోకి రావాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం బాధ్యులు కే.శేఖర్ పాల్గొన్నారు




# వేములవాడలో ఎరువుల దుకాణాలు తనిఖీ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శుక్రవారం రోజున వేములవాడ పట్టణంలోని ఎరువుల దుకాణ సముదాయాలను టాస్క్ ఫోర్స్ టీం ద్వారా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అందరూ డీలర్లు యూరియా మరియు ఇతర ఎరువులను పంటకు అనుగుణంగా రైతులకు ఇవ్వాలని తెలియజేయడం జరిగింది. వేములవాడ మండలంలో ప్రస్తుతం ఎటువంటి యూరియా కొరత లేదు అని, రైతులెవరు ఆందోళన చెంద వద్దు అని, ప్రస్తుతం వేములవాడ మండలంలో 60 టన్నుల యూరియా అందుబాటులో ఉంది అని, ఇంకా రైతుల అవసరాల నిమిత్తం సమయానుకూలంగా యూరియా సరఫరా ఉంటుందని, అదేవిధంగా రైతులు నానో యూరియా వాడాలని వ్యవసాయ అధికారులు సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వేములవాడ మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ మరియు పోలీస్ సైట్ కానిస్టేబుల్ సతీష్ పాల్గొన్నారు.



# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. అయితే ఈ ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి... ఏసీపీ నరేష్ రెడ్డి



**కూకట్పల్లి (ప్రజాబలం) జనవరి 09:**సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ డివిజన్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు సైబరాబాద్ పోలీసులు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నమన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో బాలానగర్ డివిజన్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి ప్రజలకు పలు సూచనలు చేశారు. సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలుసైబరాబాద్ కమిషనరేట్ లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించామని, ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఊరు వెళు_న్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు.బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకుంటే ఉత్తమం.బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. మ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. మ్ సెక్యూరిటీ సర్వైలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా లేరా అనేది తెలియదు.ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని ఏసీపీ రెడ్డి తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## పట్లూర్ గ్రామపంచాయతీ, ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్వో, గ్రామ సర్పంచ్,పరుశురాం




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 9 (ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం పట్లూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న మర్పల్లి,తాసిల్దార్ గ్రామ సర్పంచ్ పరుశురాం, ఎస్ ,ఐ ,ఆర్ ,వెరిఫికేషన్ గురించి చర్చించడం జరిగింది, ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్ లిస్టులో నమోదు చేయాలి చనిపోయినటువంటి వారిని వెంటనే ఓటర్ లిస్ట్ నుండి తొలగించాలి ఇల్లు అడ్రస్ మారినటువంటి వారికి సరియైన అడ్రస్సు సరి చేయాలి గ్రామంలో ఉన్న ప్రతి ఇంటింటిని బూతు లెవెల్ ఆఫీసర్ చెక్ చేసి వివరాలు సేకరించి సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని చర్చించారు అడ్రస్సు ఇంటిపేరు ఏమైనా తప్పులు ఉంటే వెంటనే సవరణ చేయాలని కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు సర్వే చేయడం వల్ల పక్క గా ఉన్న ఓటరు నిజంగా బయటికి వస్తాడు చనిపోయిన గ్రామంలో లేకపోయినా తప్పుడు సమాచారం ఏమైనా ఉంటే వెంటనే తొలగింపు జరుగుతుందని తెలిపారు దీనివలన మన గ్రామంలోని ఓటర్ల సంఖ్య ఉన్నది ఉన్నట్టుగా నిజం తెలుసుకోవచ్చని చర్చించినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో మర్పల్లి తాసిల్దార్ ,పట్లూర్ గ్రామ సర్పంచ్ పరుశురాం ,ఉప సర్పంచ్ అఖిల్, గ్రామ సెక్రెటరీ గోపాల్, సీనియర్ నాయకులు కాశీనాథ్, వార్డు మెంబర్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సంక్రాంతి సెలవుల్లో ఇళ్ల భద్రతపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 9(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** వికారాబాద్ జిల్లా ఎస్పీ,రాబోయే సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా జిల్లా ప్రజలు తమ స్వగ్రామాలకు, ఇతర పట్టణాలు మరియు దూర ప్రాంతాలకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఇళ్లకు తాళం వేసి వెళ్లే సందర్భాల్లో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ,ప్రజలకు సూచించారు,ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగలను దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యాప్తంగా నిరంతర పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ముఖ్యంగా నివాస ప్రాంతాలు, అపార్ట్‌మెంట్లు, గ్రామాలు, పట్టణాల్లో గస్తీ పెంచి, రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పండుగల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు తమ ఇళ్లకు సురక్షితంగా తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువులు, నగదు, బంగారం ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్‌లలో భద్రపరచాలని సూచించారు. అలాగే పొరుగువారికి లేదా సమీప బంధువులకు సమాచారం ఇవ్వడం, అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలియజేయడం ద్వారా అదనపు భద్రత పొందవచ్చని తెలిపారు. దొంగతనాలను నివారించడానికి పోలీస్ అధికారుల నియమ , నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఎస్పీ తెలిపారు అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 112 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతోనే శాంతియుతంగా, సురక్షితంగా పండుగలను జరుపుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.






Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com